నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
ఆదివారం
11.01.2026

విజేత హై స్కూల్ లో ఘనంగా సంక్రాంతి పండుగ సంబరాలు

నీలగిరి వార్త నారాయణఖేడ్ జనవరి 10 :

విజేత హై స్కూల్ లో ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి సంక్రాంతి పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. శనివారం రోజు పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడింది. ఈ సందర్భంగా విద్యార్థులు అందంగా ముగ్గులు వేసి తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. అలాగే ఆటల పోటీలు, పట పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..సంక్రాంతి పండుగ మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను గుర్తు చేసే ముఖ్యమైన పండుగ అని అన్నారు. ఇలాంటి పండుగల ద్వారా విద్యార్థుల్లో ఐక్యత, ఆనందం, సాంస్కృతిక విలువలు పెంపొందుతాయని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా చురుగ్గా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని సంక్రాంతి సంబరాలను ఆనందంగా జరుపుకున్నారు.

పశు పోషణ ఆరోగ్యలపై జాగ్రత్త తీసుకోవాలి

మండల పశువైద్యాధికారి జెసి క్రాంతి

నీలగిరి వార్త నారాయణఖేడ్ జనవరి 10 :

రైతులు తమ పశువుల పోషణ ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిర్గాపూర్ మండల పశువైద్యాధికారి డాక్టర్ జెసి క్రాంతి అన్నారు శనివారం నాడు మండల పరిధిలోని గరిడేగామా గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరం నందు ఆమె పాల్గొన్నారు ఈ సందర్భంగా పునరుత్పత్తికి యోగ్యమైన పశువులను గర్భస్థ పరీక్షలు నిర్వహించారు మరియు పశువు పోషణ ఆరోగ్యాలపై రైతులకు అవగాహన కల్పించారు అలాగే కృత్రిమ గర్భాదాలను ద్వారా మీరు జాతి పశుసంపద పెంచుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామంలోని పశువులకు వ్యాధి నిరోధక టీకాలు మరియు కృత్రిమ గర్భధారణ టీకాలు దూడలకు నట్టల నివారణ మందులను వేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నగేష్ గోపాల్ మిత్ర సూపర్వైజర్ ఏ తుక్కారెడ్డి గోపాలమిత్రులు ఎం సుమంత్ జి నాగ్ గోందా గ్రామ పెద్దలు పాడి రైతులు పాల్గొన్నారు.

ప్రతీపేదవాడికి ఒక్క పూటైనా ఆహారానందించ డానికి మీ వంతు సహకారం అందించండి

- దాతల సహకారంతో 1724 రోజులుగా పేదలకు అన్నదాన కార్యక్రమం

- అన్నపూర్ణే! సదాపూర్ణే! శంకర ప్రాణ వల్లభే!
జ్ఞానవైరాగ్య సిద్ధ్యర్థం భిక్షాం దేహీ చ పార్వతి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1724 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున లక్ష్మీగణపతి, రాజన్న, భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు మరియు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాత లుగా పుట్టినరోజు సందర్భంగా ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ అందాసు మహిపాల్ నవ్యగీత దంపతులు శాశ్వత దాతలుగా డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు ప్రతాప స్వప్న సంపత్ దంపతులు నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు గణాచారి మఠం శైలజ సాంబశివు దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర శిరీష సాయిచంద్ర శర్వాణి రవిచంద్ర హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష సాయికృష్ణ ఉన్నారని మీయొక్క పుట్టినరోజు, పెళ్ళిరోజు మరియు ఇతరత్ర కార్యక్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్కపూటైనా భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని 92469 39388 నంబరుకు సంప్రదించాలని, ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ పాత సంతోష్ పొలాస రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికల వేళ ఊహించని నిర్ణయం, కీలక మలుపు

- రాజకీయాల్లో కీలకపరిణామాలు చోటు చేసుకుంటున్న నేపథ్యం - తెలంగాణలో అసలు సిసలైన రాజకీయ సమరం మొదలు -ఇదే నెల 21 లేదా 22 తేదీల్లో నోటిఫికేషన్ విడుదలకు ఏర్పాట్లు -ఆరు మున్సిపల్ కార్పొరేషన్లు, -117 మున్సిపాలిటీలకు ఎన్నికలు



(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నపరిస్థితి నెల కొంటున్నది పంచాయితీ ఎన్నికలు పూర్తి కావటంతో ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల దిశగా కసరత్తు జరుగుతోంది. సీఎం రేవంత్ జిల్లాల పర్యటనలు ఖరారయ్యాయి. అధికార కాంగ్రెస్ మున్సిపల్ పోరు వ్యూహం సిద్ధం చేసింది. అటు బీఆర్ఎస్, బీజేపీ సైతం ఈ ఎన్నికలకు సై అంటున్నాయి. ఈ క్రమం లోనే ఎన్నికల సంఘం షెడ్యూల్ ఎన్నికల తేదీల పై ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ ఎన్నికలు ప్రధాన పార్టీలకు సెమీ ఫైనల్స్ గామారుతున్నాయి.

తెలంగాణలోఅసలుసిసలైన రాజకీయ సమరం మొదలు

తెలంగాణలో అసలు సిసలైన రాజకీయ సమరం మొదలైంది. ప్రధాన పార్టీలపై పబ్లిక్ పల్స్ ఏంటో స్పష్టత వచ్చేందుకు సమయం ఆసన్నమైంది. మున్సిపల్ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు ఎన్నికల సంఘం తుది కసరత్తు చేస్తోంది. రాష్ట్రంలోని ఆరు మున్సిపల్ కార్పొరేషన్లు, 117 మున్సిపాలిటీలకు ఈ ఎన్నికలు జరుగనున్నాయి.

ఇదే నెల 21 లేదా 22 తేదీల్లో నోటిఫికేషన్ విడుదలకు ఏర్పాట్లు

ఈ నెల 17న ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉందని సమాచారం. అదే విధంగా ఇదే నెల 21 లేదా 22 తేదీల్లో నోటిఫికేషన్ విడుదల చేసి ఫిబ్రవరి 20వ తేదీ లోగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఎన్నికల సంఘం భావిస్తోంది. ఈసారి బ్యాలెట్ పేపర్ ద్వారానే ఎస్ఈసీ ఎన్నికలకు వెళ్తున్నది. దీంతో, ఇప్పుడు ఈ ఎన్నికలు ప్రధాన పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారుతోంది

ఇదే నెల 21 లేదా 22 తేదీల్లో నోటిఫికేషన్ విడుదల

పంచాయితీ ఎన్నికల ఫలితాల తరువాత కాంగ్రెస్ బీఆర్ఎస్ లో మున్సిపల్ పోరులో విజయం పైన ధీమా పెరిగింది. దీంతో, వీలైనంత త్వరగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని అధికార కాంగ్రెస్ భావిస్తోంది. విద్యార్థుల పరీక్షల సీజన్ ప్రారంభానికి ముందే ప్రక్రియను ముగించాలని చూస్తున్నారు. అయితే, ఓటరు జాబితాలు తప్పుల తడకగా ఉన్నట్టు ఇప్పటికే అనేక జిల్లాల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయి. ఒక్కో కుటుంబం ఓట్లు వేర్వేరు చోట్ల ఉన్నట్టుగా ఆరోపణ లు వచ్చా యి. ఈ నేపథ్యంలో ఈ నెల 10న పూర్తి కావాల్సిన తుది ఓటరు జాబితా ప్రకటన 12న ప్రచురించేలా అవకాశం కల్పించాలని ఇటీవల ఎస్ఈసీతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాల ఎన్నికల అధికారులు కోరినట్టు తెలిసింది. రాష్ట్రంలోని 32 జిల్లాల పరిధిలోని 6 మున్సిపల్ కార్పొరేషన్ల లోని 366 వార్డులు, 117 మున్సిపాలిటీల పరిధిలోని 2,630 వార్డులకు సంబంధించిన ఓటర్ల తుది జాబితాను ఈ నెల 12న ప్రచురించాలని కమిషనర్ ఆదేశించారు. దీంతో, రాష్ట్రంలో ఈ నెల 17న మున్సిపల్ షెడ్యూల్ విడుదల అయితే, ఎన్నికల కోడ్ అమల్లోకి రానుంది.

కలెక్టర్ల కంటే నేనే ఎక్కువ ఉమ్మడి అధికారి అహంకారం!

- ఉమ్మడి జిల్లాలోని కలెక్టర్లను సైతం ఖాతరు చేయని అధికారిలి
- విధులు పాలమూరులో విందులు హైదరాబాద్‌లో?
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సదరు అధికారి ప్రవర్తనపై చర్చ?
- తహశీల్దార్లనుఅడ్డుపెట్టుకుని తనకు ఇష్టమైన వారికి ఇసుక వేలం?
- లక్షల రూపాయల అక్రమాలు వెల్లువెత్తుతున్న విమర్శలు

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

ఉమ్మడి జిల్లాలో కలెక్టర్లను సైతం ఖాతరు చేయకుండా అధికారి ఆకుల శ్రీకాంత్ ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సీజ్ చేసిన ఇసుక డంపులను నిబంధనలకు విరుద్ధంగా తహశీల్దార్లనుఅడ్డుపెట్టుకుని తనకు ఇష్టమైన వారికి కట్టబెడుతూ లక్షల రూపాయల అక్రమాలకు పాల్పడుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. విధులను విస్మరించి హైదరాబాద్ కేంద్రంగా విందుల్లో మునిగితేలుతున్న సదరు అధికారి తీరుపై జిల్లా వ్యాప్తంగా చర్చ సాగుతోంది.

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సదరు అధికారి ప్రవర్తనపై చర్చ.

ఉమ్మడి జిల్లాలో ఉన్న జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులను సైతం సదరు అధికారి ఆకుల శ్రీకాంత్ ఏమాత్రం ఖాతరు చేయడం లేదనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. 'ఈ జిల్లాలో ఇసుకపై పూర్తి అధికారం నాదే! నా మాటే శాసనం అన్నట్లుగా ఆయన వ్యవహరిస్తున్నారని తోటి అధికారులు గుసగుసలాడుకుంటున్నారు. జిల్లా యంత్రాంగానికి సమాచారం ఇవ్వకుండానే ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం, క్షేత్రస్థాయి సిబ్బందిని భయభ్రాంతులకు గురిచేయడం ఆయన దైనందిన శైలిగా మారిందని తెలుస్తోంది.

విధులు పాలమూరులో విందులు హైదరాబాద్‌లో?'

విధులు పాలమూరులో విందులు హైదరాబాద్‌లో'అంటూ జిల్లాలో తీవ్రమైన చర్చ సాగుతోంది. అక్రమాల్లో ఆరి తేరిన సదరు అధికారి ఉమ్మడి జిల్లాకు తానే సర్వాధికారినని విర్రవీగుతున్నట్లు చర్చ సాగుతోంది. స్థానిక జిల్లాస్థాయి అధికారులను, యంత్రాంగాన్ని ఏమాత్రం లెక్కచేయకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నట్లు చాలా మంది బాహాటంగానే ఆరోపిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ వదిలేసి హైదరాబాద్ కేంద్రంగా చక్రం తిప్పుతూ విందులు, వినోదాల్లో మునిగితేలు తున్నారనే వార్తలు పూర్తిగా వాస్తవాలేనని ప్రజలు చర్చించుకుంటారు.

ఇష్టారాజ్యంగా ఇసుక విక్రయాలు తహశీల్దార్ల ద్వారా?

వంగూరు, ఉప్పునుంతల మండలాల్లో గతంలో సదరు అధికారి సీజ్ చేసిన ఇసుక దంపుల విషయంలో నిబంధనలు తుంగలో తొక్కి ప్రకారం బహిరంగ వేలం లేదా ప్రభుత్వ ఆదేశాల మేరకు జరగాల్సిన విక్రయాలను ఓ ఉన్నతాధికారి తనకిష్టమైన వారికి కట్టబెడుతున్నట్లు సమాచారం. స్థానిక తహశీల్దార్లను అడ్డు పెట్టుకుని ఈ వ్యవహారాన్ని నడిపిస్తున్నట్లు వార్త లువిన్పిస్తున్నాయి వినిపిస్తున్నాయి. సీజ్ చేసిన ఇసుకను తమకు అనుకూలమైన వ్యక్తులకు తక్కువ ధరకే ధారాదత్తం చేస్తుండడం వెనుక రూ.లక్షల రూపాయల చేతులు మారుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

రేవంత్ రెడ్డి వర్సెస్ కేసీఆర్

రాజ్యసభ సీట్లు దక్కేదెవరికి?

- అధికార, ప్రతిపక్షాల మధ్య నెంబర్ గేమ్? రేవంత్ వర్సెస్ కేసీఆర్:
- తెలంగాణ రాజకీయాలు క్రమంగా కీలక దశకు?
- ఖాళీ కాబోతున్న రెండు రాజ్యసభ స్థానాలకు అదృష్టవంతులెవరో?

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావడంతో ఇక పరిపాలన, పార్టీ బలోపేతంపై అధికార కాంగ్రెస్ దృష్టి సారించింది. ఈ క్రమంలో ప్రత్యర్థులను ఇరుకున పెట్టేందుకు అందివచ్చే ఏ అవకాశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వదులుకోవడం లేదు. దీంతో ప్రభుత్వం ప్రతిపక్షాల మధ్య రాజకీయం రంజుగా సాగుతోంది. ఈ నేపథ్యంలో త్వరలోనే రాష్ట్రంలో రెండు రాజ్యసభ స్థానాలు ఖాళీ కాబోతుండటం రాజకీయంగా ఆసక్తిని రేపుతోంది. కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు అభిషేక్ మను సింఘ్వీ, బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు కేఆర్ సురేశ్ రెడ్డిలు ఏప్రిల్ 9వ తేదీన రిటైర్ కానున్నారు. దీంతో ఈ స్థానాల భర్తీకి మార్చి తొలి వారంలో షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది.

అధికార, ప్రతిపక్షాల మధ్య నెంబర్ గేమ్? రేవంత్ వర్సెస్ కేసీఆర్:

ప్రస్తుతం ఉన్న సంఖ్యా బలం ఆధారంగా కాంగ్రెస్ పార్టీ సొంతంగా ఒక స్థానాన్ని కైవసం చేసుకునే అకాశం ఉండగా రెండో స్థానం కోసం అధికార, ప్రతిపక్షాల మధ్య నెంబర్ గేమ్ అనివార్యం కానుందనే అంచనాలు ఉన్నాయి. ఒక్క స్థానం గెలిచిందుకు 40 మంది ఎమ్మెల్యేలు అవసరం. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి 66 మంది సభ్యులు ఉండగా బీఆర్ఎస్?కు 37 మంది, బీజేపీకి 8, ఎంఐఎంకు 7, సీపీఐ కి 1 ఎమ్మెల్యే ఉన్నారు. ఈ లెక్కన కాంగ్రెస్ పార్టీ ఒక స్థానాన్ని ఈజీగా తన ఖాతాలో వేసుకోబోతోంది. దీంతో రెండో స్థానం గెలిచేందుకు నెంబర్ గేమ్ అనివార్యం కానుంది. ఇక తమ సిట్టింగ్ స్థానాన్ని బీఆర్ఎస్ దక్కించుకోవాలంటే ఆ పార్టీకి మరో ముగ్గురు ఎమ్మెల్యేలు అవసరం. ఇందులోనూ 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గతంలో సీఎం రేవంత్ రెడ్డిని కలవడంతో వారు సాంకేతికంగా బీఆర్ఎస్?లో కొనసాగుతున్నా రాజకీయంగా వారు ఎటువైపు నిలుస్తారు అనేది బీఆర్ఎస్ కు టెన్షన్ గా మారనుంది. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, గులాబీ బాస్ కేసీఆర్ మధ్య రెండో స్థానం కోసం ఎలాంటి పొలిటికల్ గేమ్ నడవనుంది అనేది ఆసక్తిగా మారింది.

ఖాళీ కాబోతున్న రెండు రాజ్యసభ స్థానాలకు అదృష్టవంతులెవరో?

రాష్ట్రంలో ఖాళీ కాబోతున్న రెండు రాజ్యసభ స్థానాలను ఎవరితో భర్తీ చేయబోతున్నారు అనేది చర్చనీయాశంగా మారింది. గెలుపు ఓటముల విషయంలో నెంబర్ గేమ్ ఎలా ఉన్నా కాంగ్రెస్ పార్టీ ఎవరికి రాజ్యసభ అవకాశం ఇవ్వనుంది అనేది ఆసక్తిగా మారింది. రెండు స్థానాల్లో బరిలోకి దింపితే ఒకటి తిరిగి అభిషేక్ మను సింఘ్వీ అవకాశం ఇచ్చి ఇంకొకటి రాష్ట్రానికి చెందిన వారిని బరిలోకి దింపనుందనే చర్చ జరుగుతోంది. అసలే రాష్ట్రంలో అధికార పార్టీ కావడంతో కాంగ్రెస్?లో రాజ్యసభ అవకాశం ఆశిస్తున్న వారి సంఖ్య పెద్దగానే ఉంది. చాలా కాలంగా పార్టీ కోసం పని చేస్తున్నా ఎలాంటి పదవులు లేవని అందువల్ల తమకు అవకాశం కల్పించాలని అధిష్టానం వద్దకు ఇప్పటి నుంచే విజ్ఞప్తులు పంపుతున్నట్లు చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో రెండు రాజ్యసభ స్థానాల కోసం చాన్స్ కొట్టేయబోతున్న ఆ అదృష్టవంతులు ఎవరో అనే టాక్ వినిపిస్తోంది.

పట్టణ ప్రజలను ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారు?

- కాంగ్రెస్ చేసిన అభివృద్ధి పథకాలపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ ఫైర్!
- పారిశుద్ధ్యం నుండి పౌరసేవల దాకా అన్ని విభాగాలు పడకేశాయి
- పాత పనులకే మళ్లీ శంకుస్థాపనలు- కొత్తగా చేసింది ఏముందని?
- ఈ రెండేళ్లలో పట్టణాలకెన్ని నిధులు ఇచ్చారో? చెప్పాలని డిమాండ్

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గట్టిగా బుద్ధి చెప్పడం ఖాయమని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్‌లో ఖమ్మం, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల పార్టీ శ్రేణులతో జరిగిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. గత రెండేళుగా రాష్ట్రంలోని పట్టణాలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా సంక్షోభంలోకి నెట్టిందని ఆయన మండిపడ్డారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రెండేళ్ల కాలంలో పట్టణాలకు ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వని ఏకైక ప్రభుత్వం ఇదేనని ఎద్దేవా చేశారు. పారిశుద్ధ్యం మొదలుకొని పౌర సేవల వరకు అన్ని విభాగాలు పడకేసి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను, వ్యవసాయాన్ని ఆగం చేసిన పాలకులు.. ఇప్పుడు పట్టణాలను సైతం గాలికొదిలేసి ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారని కేటీఆర్ నిలదీశారు. పట్టణ ప్రజలు కాంగ్రెస్ పాలనపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని ఆయన తెలిపారు.

పాత పనులకే మళ్లీ శంకుస్థాపనలుకొత్తగా చేసింది ఏముందని?

గత ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులకు మళ్లీ శిలాఫలకాలు వేయడం తప్ప ఈ ప్రభుత్వం కొత్తగా చేసిందేమీ లేదని కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో ప్రారంభించిన రోడ్లు, కమ్యూనిటీ హాళ్లు, మోడల్ మార్కెట్ల వంటి అనేక మౌలిక వసతుల ప్రాజెక్టులకు నిధులు నిలిపివేయడంతో అవన్నీ అర్ధాంతరంగా ఆగిపోయాయని తెలిపారు. దమ్ముంటే ఈ రెండేళ్లలో పట్టణాలకు ఎన్ని నిధులు ఇచ్చారో, ఎంత అభివృద్ధి చేశారో చూపించి ప్రజలను ఓట్లు అడగాలని కాంగ్రెస్ నేతలకు ఆయన సవాల్ విసిరారు

అంబర్‌పేట్ పీఎస్ ఎస్ఐ భానుప్రకాష్ రెడ్డి అరెస్ట్

- సర్వీస్ రివాల్వర్ పోగొట్టుకున్నకేసులో రిమాండ్‌లో ఉన్న ఎస్సై
- చోరీ కేసుల్లో రికవరీ చేసిన సొత్తును కాజేసినట్లు ఆరోపణల నిరూపణ
- పోలీస్ కమిషనర్ విసి సజ్జనార్ విచారణలో విషయం బయటకు

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

సర్వీస్ రివాల్వర్ పోగొట్టుకున్న కేసులో రిమాండ్‌లో ఉన్న అంబర్‌పేట్ పిఎస్ ఎస్సై భానుప్రకాష్‌ను పోలీసులు శనివారం అరెస్టు చేశారు. భానుప్రకాష్ రెడ్డి సర్వీస్ రివాల్వర్‌ను పోగొట్టుకోవడంతో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. కేసు నమోదు చేసుకున్న అంబర్‌పేట్ పోలీసులు చంచల్‌గూడ జైలుకు రిమాండ్‌కు తరలించారు. భాను ప్రకాష్ ఓ చోరీ కేసులో రికవరీ చేసిన బంగారాన్ని కుదువబెట్టుకోవడంతో అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులోనే విచారించేందుకు పోలీసులు భానుప్రకాష్‌ను అరెస్టు చేశారు. చంచల్‌గూడ జైల్లో ఉన్న భానుప్రకాష్ రెడ్డిని అంబర్‌పేట్ పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తీసుకుని వెళ్లారు. ఎస్సై భాను ప్రకాశ్‌రెడ్డి నుంచి బెట్టింగ్‌లకు బానిసవడం, అప్పుల ఊబిలో కూరుకుపోవడంతో నేరాల బాటపట్టాడు. భాను ప్రకాశ్‌రెడ్డి బెట్టింగ్ కోసం చేసిన అప్పులు తీర్చడం కోసం చోరీ కేసుల్లో రికవరీ చేసిన సొత్తును కాజేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ విషయంపై విచారణ చేసిన పోలీసులు వాటిని తాకట్టు పెట్టినట్లు గుర్తించారు. పోలీసుల విచారణలో ఆయన పొంతన లేని సమాధానాలు చెప్పారు. గన్ మిస్సింగ్ గురించి అధికారులు ప్రశ్నించినప్పుడు భానుప్రకాశ్‌రెడ్డి పలు రకాల స్టేట్‌మెంట్లు ఇచ్చినట్లు తెలిసింది ఏకంగా హైదరాబాద్ పోలీస్ కమిషనర్ విసి సజ్జనార్ విచారించిన తర్వాత భానుప్రకాష్ అసలు విషయం చెప్పనట్లు తెలిసింది. రైల్లో ప్రయాణిస్తున్న సమయంలో రివాల్వర్ పోయిందని అధికారులను నమ్మించే ప్రయత్నం చేసినట్లుతెల్సింది తె అసలు విషయం చెప్పకపోవడంతో పోలీసులు భానుప్రకాష్ రెడ్డిని అరెస్టు చేసి జైలుకు తరలించారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీపేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేములవాడ పట్టణ పరిధిలోని అర్హులైన 40 మంది లబ్ధిదారులకు 14 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహయ నిధి చెక్కులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం పంపిణీ చేశారు ఇచ్చట కాంగ్రెస్ పార్టీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాజు వైస్ ఛైర్మన్ కనికరపు రాకేష్ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు రాజు సాగరం వెంకట స్వామి చిలుక రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాజన్న ఆలయ అభివృద్ధిలో భాగంగా భారీ కంటైనర్ టాయిలెట్ల తరలింపు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం (రాజన్న ఆలయం) అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా శని వారం రోజున ఆలయ పార్కింగ్ ప్రాంగణంలో ఉన్న భారీ కంటైనర్ టాయిలెట్లను భక్తుల సౌకర్యార్థం శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలోని కోడె క్యూలైన్లు ఉచిత దర్శనం పక్కన ఏర్పాటు చేశారు ఈ తరలింపు ప్రక్రియను రెండు క్రేన్ల సహాయంతో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు ఈఈ రాజేష్ డీఈ శ్రీ రఘునందన్ ఏఈ రామకృష్ణారావు ఏఈఓ జి అశోక్ కుమార్ పాటు సానిటేషన్ ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది మరియు ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు. భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

ఘనంగా బిఆర్ఎస్ పార్టీ నేత జన్మదిన వేడుకలు

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు తోట సురేందర్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు తెలంగాణ ఉద్యమకారులు జంగిల్ రవీందర్ మాట్లాడుతూ స్నేహానికి ప్రతీకగా నిలిచిన తోట సురేందర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సీనియర్ నాయకులకు తోడబుట్టిన తమ్ముడిగా పార్టీ యువజన విభాగాలకు, విద్యార్థి సంఘాలకు సురేందర్ అన్నల ఉంటూ పార్టీకి గొప్ప సేవలు అందిస్తున్నారు అని అన్నారు. సురేందర్ చేసిన సామాజిక సేవా కార్యక్రమాలను రవీందర్ కొనియాడారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు మేడిపల్లి సంపత్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సూరిబాబు, ఈశ్వర్, బోరిగం వెంకటేష్, రాజా రమేష్, బడికెల సంపత్, బట్టు రాజకుమార్, పూసల ఓదెలు, పల్లె నర్సింహులు, కొండల్ రావు, అబ్బాస్, సిపిఐ నాయకులు దుర్గ రాజ్, భూపెల్లి కనకయ్య, బెల్లం అశోక్ అరుణ్, సిపెల్లి సాగర్, మాసు వెంకటేష్, ముస్తఫా, నవీన్ పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు గొప్పవరం

- నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్) కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ పరిధిలోని మధుర నగర్ వాసులు సి. రాజ్య లక్ష్మి గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేక కుటుంబ సభ్యులు లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితురాలికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2,00,000/- ల సీఎం సహాయనిధి – ఎల్వోసీ ని మంజూరి చేయించారు. రూ 2,00,000/- (రెండు లక్షల రూపాయలు) మంజూరి పత్రాలను బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదిరెడ్డి కి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రావు, ప్రశాంత్ రెడ్డి, కొలన్ విక్రమ్ రెడ్డి, నవీన్ కుమార్, రాజ్ సుర పాల్గొన్నారు.

నాలెడ్జ్ ఐకాన్ స్కూల్‌లో ఘనంగా సంక్రాంతి వేడుకలు

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్) కుత్బుల్లాపూర్:

నాలెడ్జ్ ఐకాన్ స్కూల్‌లో సంక్రాంతి పండుగను ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రంగురంగుల సంప్రదాయ వేషధారణలో హాజరై పాఠశాల ప్రాంగణం పండుగ కళతో కళకళలాడింది. పాఠశాల ప్రాంగణమంతా విద్యార్థులు వేసిన అందమైన ముగ్గులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బోగి పండుగను ప్రతిబింబించే బోగి మంటలు, హరిదాసు వేషధారణలు, కోలాటాలు, జానపద నృత్యాలు, సంప్రదాయ ఆటలు నిర్వహించబడ్డాయి. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అలాగే సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను తెలియజేసే ప్రసంగాలు, మన సంప్రదాయాలను గుర్తు చేసే కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల ద్వారా విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, పండుగల విలువలు మరింత బలపడినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కారస్పాండెంట్ ఎం.వై. రాజేష్ కుమార్ మాట్లాడుతూ,"సంక్రాంతి వంటి సంప్రదాయ పండుగలను పాఠశాలల్లో జరుపుకోవడం ద్వారా విద్యార్థుల్లో మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవం పెరుగుతుందని, ఐక్యత, ఆనందం అలవడుతాయని" అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని సంక్రాంతి వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.

KNOWLEDGE ICON SCHOOL
HAPPY MAKARA SANKRANTI

ఘనంగా ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు పాల్గొన్న ప్రముఖులు

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

చందానగర్ డివిజన్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం రోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు, శ్రేయోభిలాషులు జవహర్ కాలని వాసుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. తొలుత శాలువా లతో సునీత ప్రభాకర్ రెడ్డి దంపతులను సత్కరించి ప్రభాకర్ రెడ్డి చే కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి నిండు నూరేళ్ళు వర్ధిల్లాలి అని ఆకాంక్షించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ రఘునందన్ రెడ్డి, సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు, ప్రీతం కుమార్, మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ రంగా రెడ్డి జిల్లా మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ అయాజ్ అహ్మద్ ఖాన్, యాదగిరి గౌడ్, ఆలీ అహ్మద్ ఖాన్, నడిమింటి కృష్ణ, మల్లెల జయ, మన్నెపల్లి సాంబశివరావు, యలమంచి ఉదయ్ కిరణ్, వీరమళ్ళ వీరేందర్, తిరుపతి, రాజన్ తదితరులు పాల్గొన్నారు.



"సిరి ఎంక్లేవ్" నందు పర్యటించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

నీలగిరి వార్త ప్రతినిధి
(టి. రమేష్) కుత్బుల్లాపూర్:

జిహెచ్ఎంసి నిజాంపేట్ సర్కిల్ పరిధి "సిరి ఎంక్లేవ్" నందు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలోని కమ్యూనిటీ హాల్, పార్కు అభివృద్ధితో పాటు కాలనీకి అనుకోని ఉన్న ఖాళీ స్థలంలో జరుగుతున్న అక్రమ డంపింగ్ పై కాలనీ వాసులు ఎమ్మెల్యే గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కాలనీ లోని పార్కు తో పాటు కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఖాళీ స్థలంలో అక్రమ చెత్త డంపింగ్ ను పరిశీలించిన ఎమ్మెల్యే గారు....అక్రమంగా చెత్త డంపింగ్ కు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఫోన్ ద్వారా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిరి ఎంక్లేవ్ అధ్యక్షులు ఆనంద్, ఉపాధ్యక్షులు రవి, జనరల్ సెక్రటరీ మధన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ విఘ్నేష్ రెడ్డి, ట్రెజరర్ ప్రతీక్, జాయింట్ సెక్రెటరీ లక్ష్మణ్, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు పెద్దిరెడ్డి సుజాత, రాఘవేంద్రరావు, రవి కిరణ్,జ్యోతి నర్సింహా

రెడ్డి, కోలన్ మీనా సునీల్ రెడ్డి, బొర్రా దేవి చందు ముదిరాజ్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఏనుగుల అభిషేక్ రెడ్డి, చంద్రగిరి జ్యోతి సతీష్, నాయకులు బిక్షపతి, సాంబశివరెడ్డి, మల్లేష్, ముత్యాలు, జస్వంత్, ప్రవీణ్, బొబ్బ శ్రీనివాస్, సతీష్ రెడ్డి, విద్య సాగర్, ఎండీ.సలీం, స్వామి,యువ నాయకులు ఆనంద్ రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

భాగ్యరథి డిగ్రీ కళాశాలలో ఆకట్టుకున్న సంక్రాంతి వేడుకలు

- ఆకట్టుకున్న విద్యార్థుల భారతీయ సంప్రదాయాలు వేశాధారణలు,

నీలగిరి వార్త ప్రతినిధి
(టి. రమేష్) కుత్బుల్లాపూర్:

భాగ్యరథి డిగ్రీ కళాశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని విద్యార్థుల్లో భారతీయ సంప్రదాయాలు, సంస్కృతి పట్ల అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థినీల కోసం రంగోలి పోటీలు, మెహందీ పోటీలు నిర్వహించగా, విద్యార్థుల కోసం సంప్రదాయ వస్త్రధారణ కార్యక్రమం మరియు కళాశాల టెర్రస్‌పై గాలిపటాల ఎగురవేత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. రంగోలి పోటీల్లో రంగుల సమ్మేళనంతో ఆకట్టుకునే డిజైన్లు రూపొందించగా, మెహందీ పోటీల్లో సృజనాత్మకతను చాటుకున్నారు. సంప్రదాయ వస్త్రధారణలో విద్యార్థులు భారతీయ సంప్రదాయ వైభవాన్ని ప్రతిబింబించారు. గాలిపటాల ఎగురవేత కార్యక్రమం విద్యార్థుల్లో ప్రత్యేక ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ శ్రీ నల్ల జై శంకర్ గౌడ్ గారు, ప్రిన్సిపాల్ శ్రీ నవీన్ రాజ్ ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. సంక్రాంతి పండుగ యొక్క ప్రాముఖ్యతను వివరించి, విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ వేడుకల్లో కళాశాల అధ్యాపకులు మరియు బోధనేతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చివరగా పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

అభివృద్ధికి తోడు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడమే మా ప్రథమ కర్తవ్యం

- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

నీలగిరి వార్త ప్రతినిధి
(టి. రమేష్) కుత్బుల్లాపూర్:

జిహెచ్ఎంసి నిజాంపేట్ సర్కిల్ పరిధి సాయి బృందావనం ఎస్టేట్స్ కాలనీ నందు గల ఆచార్య కుంట లేక్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చెరువుల తోనే జీవ మనుగడ సాధ్యమని, మిషన్ కాకతీయ ద్వారా భూగర్భ జలాలు పెంపొందడంతో పాటు సమీప కాలనీ వాసులకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందజేయవచ్చన్నారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణ అందించడమే మా ప్రథమ కర్తవ్యమని అన్నారు. చెరువు ఆధునీకరణ పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డీజిఎం చంద్రమోహన్, ఏఈ ప్రవీణ్, సాయి బృందావనం ఎస్టేట్స్ అసోసియేషన్ సభ్యులు, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు పెద్దిరెడ్డి సుజాత,రాఘవేంద్రరావు, రవి కిరణ్,జ్యోతి నర్సింహా రెడ్డి, కోలన్ మీనా సునీల్ రెడ్డి, బొర్రా దేవి చందు

కుంట
ద్ధి పను
చున్న
కులు

ముదిరాజ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఏనుగుల అభిషేక్ రెడ్డి, చంద్రగిరి జ్యోతి సతీష్, నాయకులు సాంబశివరెడ్డి, మల్లేష్, ముత్యాలు, జస్వంత్, ప్రవీణ్, బొబ్బ శ్రీనివాస్,విద్య సాగర్, సలీం, స్వామి, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

హిందూ దేవాలయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతనిజాంపేట బీజేపీ అధ్యక్షులు బిక్షపతి

నీలగిరి వార్త ప్రతినిధి
(టి. రమేష్) కుత్బుల్లాపూర్:

భారతదేశ స్వాతంత్రం అనంతరం సోమనాథ్ ఆలయం పునర్నిర్మానం జరిగి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలోనిజాంపేట బండారి లేఔట్ లోని శ్రీ దక్షిణముఖ ఆంజనేయ స్వామి సన్నిధిలోని శివలింగానికి పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొల్లి మాధవి పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించారుపూజ అనంతరం నిజాంపేట బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ మాట్లాడుతూద్వాదశ జ్యోతిర్లింగాలలోని శివనామములలో ఒక పేరు సోమనాథుడు అని ప్రపంచానికి సనాతన ధర్మం గురించి గీతా రూపంలో బోధించిన ఆ శ్రీకృష్ణ పరమాత్ముడు సోమనాథ్ ఆలయ ప్రదేశంలో తన అవతారాన్ని చాలించినట్లు ప్రతీతి స్థల పురాణం ప్రకారం సోమనాథ్ దేవాలయాన్ని చంద్రుడు బంగారంతో నిర్మించాడని మనదేశంలో నిర్మించిన హిందూ దేవాలయాల్లో ఉన్న సంపదను కొల్లగొట్టడానికి కొంతమంది దేశద్రోహుల సహాయ సహకారాలతో గజిని మహమ్మద్ సోమనాథ్ ఆలయ పైన దాదాపు 12సార్లు దాడి చేసి సంపదను కొల్లగొట్టాడని అలాగే అల్లావుద్దీన్ కిల్లి ,గోరి మమ్మద్, ఔరంగజేబు లాంటివారు అనేకమార్లు దేవాలయం పైన దాడులు చేసి శిధిలా వ్యవస్థకు తీసుకొచ్చారని అలాంటి దేవాలయాన్ని భారతదేశ స్వాతంత్రం అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్, కేఎల్ మునిష్ లాంటి వారి స్ఫూర్తితో 1951లో ఆలయ పునర్నిర్మాణం చేపట్టడం జరిగిందని ఇప్పటికి భారతదేశంలో ఏదో ఒక ప్రాంతంలో హిందువుల పైన హిందూ సనాతన ధర్మం పైన హిందూ గుడుల పైన దాడులు జరుగుతూనే ఉన్నాయని దీనికి కారణం ఎవరో కాదని మన హిందువులలో ఐక్యమత్యం లేకపోవడమే అని ప్రభుత్వాలు కూడా ఆదాయాలు వచ్చే దేవాలయాల పైన దోచుకుంటున్నాయని ప్రజలు చందాలు వేసుకుని దేవాలయం నిర్మించి అభివృద్ధి చేసిన తర్వాత దాన్ని పబ్లిక్ ప్రాపర్టీ గా దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకుంటున్న ప్రభుత్వాలు భారతదేశం లోని ఏ రాష్ట్రంలోనైనా సరే వేరే మతాలకు



సంబంధించి యాత్రలకు వెళ్ళడానికి ప్రభుత్వ ఖజానా నుండి సహాయ సహకారాలు అందిస్తు ,వారి ప్రార్థన మందిరాల నిర్వహణను వారి సొంత ప్రాపర్టీగా వ్యవహరిస్తుంటే చూస్తూ ఉన్నటువంటి ప్రభుత్వాలు అయోధ్యలో ఉన్న రామా మందిరానికి లేదా ఏ కాశీ యాత్రకు వెళ్తామంటే హిందూ భక్తులకు ఏ ఒక్క ప్రభుత్వం కూడా సహాయం చేయడానికి ముందుకు రాదని,ఇతర మతస్తులకు బోర్డులు ఉన్నట్టుగానే మన హిందూ సనాతన ధర్మాన్ని కాపాడుకోవడానికి జాతీయ స్థాయిలో హిందూ సనాతన బోర్డు ను ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని గడప లోపల మనలో ఎన్ని కులాలుగా ఉన్నప్పటికీ గడప దాటిన తర్వాత అందరూ కూడా మన హిందూ అని భావించినప్పుడే అది సాధ్యమవుతుందని ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దాసి నాగరాజు, మాజీ కార్పొరేటర్ విజయ లక్ష్మి,నిజాంపేట ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గుప్తా, మీడియా సెల్ కన్వీనర్ సుమన్ రావు, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ రచ్చ చక్రధర్, డాక్టర్ రాజు, బిల్డర్ సెల్ కన్వీనర్ పద్మ ప్రసాద్,సెక్రటరీ సతీష్ కృష్ణ, పాండు, సోషల్ మీడియా కన్వీనర్ కూన ప్రసాద్,ఐటీ సెల్ అధ్యక్షులు కిషన్, ఎక్స్ సర్వీస్మెన్ సెల్ కన్వీనర్ ఈశ్వరరావు, ఓబిసి నాయకులు మల్లేష్, విష్ణు మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటుగా హిందూ బంధువులు పాల్గొన్నారు.

శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ కి దివ్యాంగుల హక్కు చట్టం 2016 పుస్తకం అందజేత

- మేకల అశోక్ కుమార్ ముదిరాజ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శాసన మండలి డిప్యూటీ చైర్మన్ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్ ముదిరాజ్. ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి దివ్యాంగుల సమస్యలు మరియు హక్కులపై చర్చించి దివ్యాంగుల హక్కు చట్టం 2016 పుస్తకాన్ని అందజేసిన తెలంగాణ దివ్యాంగుల సమైక్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ఉద్యమ నేత. మేకల అశోక్ కుమార్ ముదిరాజ్. ఈ కార్యక్రమంలో వెంకటేష్ ముదిరాజ్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నియో ప్రగతి ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సంబరాలు

నీలగిరి వార్త నారాయణఖేడ్

జనవరి 10 :

సంక్రాంతి భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే అతి ముఖ్యమైన పండుగ. ఉగాది, దసరా, దీపావళి వంటి పండుగల మధ్య సంక్రాంతికి ప్రత్యేక గుర్తింపు ఉంది. ముఖ్యంగా ఇది రైతుల జీవితంతో ముడిపడి ఉన్న పండుగ కావడంతో "పెద్ద పండుగ"గా పిలుస్తారు. నెలల తరబడి శ్రమించిన రైతులకు పంట చేతికి వచ్చే కాలం కావడంతో ఆనందం, సంతృప్తి వెల్లివిరుస్తాయి. ప్రకృతికి, సూర్యుడికి, భూమికి కృతజ్ఞతలు తెలుపుకునే పండుగగా కూడా సంక్రాంతి భావిస్తారు. గ్రామీణ జీవనశైలి, కుటుంబ బంధాలు, సంప్రదాయాలు అన్నీ ఈ పండుగలో ప్రతిబింబిస్తాయి.సంక్రాంతి సౌరమానాన్ని అనుసరించి జరుపుకునే పండుగ. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించే రోజును మకర సంక్రమణం అంటారు. ఆ రోజునే సంక్రాంతి పండుగగా జరుపుకుంటారు. ఈ రోజు నుంచే ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభమవుతుందని శాస్త్రాలు చెబుతాయి. సూర్యుడి గమనంతో మన జీవన విధానం ముడిపడి ఉందని ఈ పండుగ గుర్తు చేస్తుంది. ఖగోళ శాస్త్రంతో మతాచారాలు కలిసిన అరుదైన పండుగగా సంక్రాంతి నిలుస్తుంది. ఈ మార్పు మన జీవితాల్లో కూడా సానుకూలత తీసుకురావాలని ప్రజలు విశ్వసిస్తారు.సంక్రాంతికి ముందు వచ్చే ధనుర్మాసానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. ఈ మాసంలో మహిళలు వేకువజామునే లేచి ఇళ్ల ముందర కళ్ళాపి చల్లి శుభ్రం చేస్తారు. ఆవు పేడతో గొబ్బిళ్లు తయారు చేసి, బంతిపూలు వంటి పువ్వులతో అలంకరిస్తారు. రంగురంగుల ముగ్గులు ఇంటి ముందర వేయడం ద్వారా శుభం, ఐశ్వర్యం రావాలని కోరుకుంటారు. ఈ సంప్రదాయాలు ప్రకృతితో మన అనుబంధాన్ని చాటుతాయి. గ్రామాల్లో ఈ రోజుల్లో ఒక ప్రత్యేకమైన ప్రశాంతత, పవిత్రత కనిపిస్తుంది.సంక్రాంతి మూడు రోజుల పండుగగా జరుపుకుంటారు. మొదటి రోజు భోగి. ఈ రోజున వేకువనే లేచి భోగిమంటలు వేస్తారు. పనికిరాని పాత వస్తువులను మంటల్లో వేసి పాతదాన్ని వదిలి కొత్త జీవితానికి సిద్ధమవుతారు. భోగి రోజు తలస్నానాలు చేసి దేవుడికి పులగం నైవేద్యంగా పెడతారు. సాయంత్రం చిన్న పిల్లలకు భోగిపళ్ళు పోస్తారు. పెద్దల ఆశీర్వాదాలతో పిల్లలు ఆరోగ్యంగా, దీర్ఘాయుష్కులుగా ఉండాలని ఆకాంక్షిస్తారు.రెండవ రోజు మకర సంక్రాంతి

అసలు పండుగ రోజు. ఈ రోజు తల్లిదండ్రులకు, పెద్దలకు తర్పణాలు విడిచి వారి ఋణం తీర్చుకుంటారు. ఇంట్లో పరమాన్నం, గారెలు, బొబ్బట్లు, అరిసెలు వంటి రకరకాల పిండివంటలు తయారు చేస్తారు. కొత్త పంటతో చేసిన వంటకాలను దేవుడికి నైవేద్యంగా పెట్టి కుటుంబ సభ్యులతో కలిసి భుజిస్తారు. కొత్త బట్టలు ధరించడం, బంధుమిత్రులను కలవడం ఈ రోజు ప్రత్యేకత. పిల్లలు గాలిపటాలు ఎగురవేస్తూ ఆనందంగా కాలక్షేపం చేస్తారు.మూడవ రోజు కనుమ పండుగ. ఈ రోజు పశువులకు ప్రత్యేక గౌరవం ఇస్తారు. వ్యవసాయానికి సహకరించే ఎద్దులు, ఆవులను అలంకరించి పూజలు చేస్తారు. గ్రామాల్లో గంగిరెద్దులు, హరిదాసులు, జంగమదేవరలతో సందడి కనిపిస్తుంది. జానపద కళలు, ఆటపాటలు ఈ రోజుల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. మొత్తం జనవరి నెల అంతా పండుగ వాతావరణం కొనసాగుతుంది. కుటుంబ ఐక్యతను పెంపొందించే, సంస్కృతిని తరతరాలకు అందించే పండుగగా సంక్రాంతి తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచింది. ఇందులో భాగంగా హరిదాస్ వేషధారణలో ఆరో తరగతి విద్యార్థి శశాంక్ అందరినీ ఆకర్షించాడు ఈ కార్యక్రమంలో రెస్పాండెంట్ కమ్మరి వెంకటరత్నం ప్రిన్సిపాల్ కమ్మరి ప్రకాష్ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు ఆనందోత్సాహాలతో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించడం జరిగింది.

పేదలను ఆదుకోవడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

- ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

నీలగిరి వార్త నారాయణఖేడ్

జనవరి 10 :

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ రెడ్డి అన్నారు శనివారం నారాయణఖేడ్ పట్టణంలోని ఆయా వార్డులో నిర్మించూకున్న ఇందిరమ్మ ఇండ్లను గృహ ప్రవేశ వేడుకలో పాల్గొని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారూ అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చాలని ఉద్దేశంలో భాగంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన బహు పేదలందరికీ ఐదు లక్షల చొప్పున అందివ్వడం జరుగుతుందని దానిని అందరూ సద్వినియోగం చేసుకొని ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు వాస్తవ రూపం దాలుస్తున్నాయన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నారాయణఖేడ్ నియోజకవర్గానికి డబుల్ బెడ్ రూములు ఇల్లు కూడా మంజూరు కానీ విషయాన్ని గుర్తు చేశారు ఇప్పుడు మన నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయని కొన్ని నిర్మాణాలు పూర్తి చేసుకుని గృహ ప్రవేశం జరుగుతుండగా మరికొన్ని వివిధ నిర్మాణా దశల్లో ఉన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో సాధ్యమైందని అన్నారు నిరుపేదలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు ఐదు లక్షల రూపాయలు మాత్రమే కాకుండా తక్కువ ధరకే నాణ్యమైన ఇసుకను కూడా ప్రభుత్వం అందిస్తుందని అందరూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో కృషి చేస్తున్న ప్రభుత్వాధికారులు గ్రామ పంచాయతీ కార్యదర్శులు హౌసింగ్ శాఖ అధికారులు అందరికీ ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు అనంతరం ఎమ్మెల్యే పట్టణంలోని దర్గా దర్శించుకొని పూజలు చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో స్థానిక పట్టణ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రభుత్వాధికారులు మరియు హౌసింగ్ అధికారులు పట్టణ పెద్దలు ప్రజలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పర్వతాపూర్ గ్రామంలో 'అరుణ'కాంతులు

- హైమాక్స్ లైట్ ను ప్రారంభించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి
- పాలమూరు ఎంపీ అరుణమ్మకు ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు

నీలగిరి వార్త ప్రతినిధి

షాద్ నగర్10/01/2026

ఈరోజు కొందుర్గు మండలం పర్వతాపూర్ గ్రామంలో పాలమూరు ఎంపీ శ్రీమతి డికె అరుణమ్మ నిధుల ద్వారా ఏర్పాటుచేసిన హైమాక్స్ లైట్ ను గ్రామ సర్పంచ్ బోయ అశోక్ ఆధ్వర్యంలో ప్రారంభించిన బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ఎంపీ అరుణమ్మ గారు అడిగిన వెంటనే హైమాక్స్ లైట్ ను పర్వతాపూర్ గ్రామానికి మంజూరు చేయడం జరిగిందన్నారు. పర్వతాపూర్ గ్రామానికి కావలసిన అభివృద్ధి పనులకు ఎంపీ నిధుల ద్వారా కావలసిన సహకారం అందిస్తానని ఎంపీ అరుణమ్మ గారు తెలపడం జరిగిందన్నారు. రాజకీయాలు పక్కన పెట్టి కలిసి మెలిసి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు విష్ణువర్ధన్ రెడ్డి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు బల్వంత్ రెడ్డి, ఉపసర్పంచ్ దామోదర్ రెడ్డి, వార్డు సభ్యులు మరాఠి సురేష్, యాదయ్య, బిజెపి సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, విజయ్ బాస్కర్, మోహన్ సింగ్, చేగు సుధాకర్ అప్ప, బాల్ రెడ్డి, దినేష్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

లక్ష్మణరావు పాత్రికేయ విలువలకు నిలువెత్తు ప్రతీక టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి

జనవరి 10:

జర్నలిస్టుల గౌరవం,హక్కులు,సంక్షేమం కోసం జీవితాంతం పోరాడిన సీనియర్ పాత్రికేయుడు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక సభ్యులు టీ.కే. లక్ష్మణ రావు సంస్మరణ సభను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ హెచ్-2843) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంతోటి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు.సభ ప్రారంభంలో లక్ష్మణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి, ఆయన ఆత్మశాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు టి.సంతోష్ చక్రవర్తి, కార్యదర్శి నానబాల రామకృష్ణ లు మాట్లాడుతూ, లక్ష్మణ రావు మృతి జర్నలిస్టు సమాజానికి తీరని లోటని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన పోరాట పటిమ టిడబ్ల్యూజేఎఫ్‌కు ఎప్పటికీ మార్గదర్శకమని పేర్కొన్నారు.ఉదయం, వార్త, సాక్షి వంటి ప్రధాన పత్రికల్లో పనిచేసిన సీనియర్ పాత్రికేయుడిగా లక్ష్మణ రావు చిన్నపెద్ద తేడా లేకుండా అందరితో స్నేహంగా మెలిగేవారని వక్తలు గుర్తు చేశారు.తెలుగు భాషపై అపారమైన పట్టు, వృత్తిలో ఎంత ఒత్తిడి ఉన్నా జర్నలిస్టులకు వ్యవహరించే వ్యక్తిత్వం ఆయన ప్రత్యేకతలని కొనియాడారు.జర్నలిస్ట్స్ ఫెడరేషన్ స్థాపనలో ఆయన పోషించిన పాత్ర రాబోయే తరం జర్నలిస్టులకు ఆదర్శమని తెలిపారు.ఈ సంతాపసభలో టిడబ్ల్యాజేఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కుంభం రవికుమార్, టీబీజేఏ జిల్లా అధ్యక్షుడు వందనపు సామ్రాట్ గుప్తా, వీడియో గ్రాఫర్స్ జిల్లా అధ్యక్షుడు అమరబోయిన ఉపేందర్, జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్, టిడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షుడు గంటెల కుమార్,టీబీజేఏ నగర అధ్యక్షుడు ఎలుగోటి వెంకట్, ప్రెస్ క్లబ్ కోశాధికారి కొదుమూరి భద్రయ్య, నగర కార్యవర్గ సభ్యుడు చిన్నంశెట్టి రాంబాబు తదితరులు పాల్గొని టీ.కే. లక్ష్మణ రావుకు ఘనంగా నివాళులర్పించారు.

PRESS CLUB KHAMMAM
సంస్మరణ సభ
టి.కె. లక్ష్మణరావు

బామ్ డిగ్రీ కాలేజ్ లో నిర్వహించిన ముగ్గుల పోటీలు

నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్ 10/01/2026

అవాపా షాద్ నగర్ ఆధ్వర్యంలో బామ్ డిగ్రీ కాలేజ్ లో నిర్వహించిన ముగ్గుల పోటీలో ఫేస్బుక్ వాట్సప్ ట్విట్టర్ వివిధ సామాజిక మాధ్యమాల్లో టైం ఎలా గడిచిపోతుందని ముగ్గులో చూపించిన విద్యార్థుల విధానము ఈ ముగ్గు పలువురుని ఆకర్షిస్తుంది.

సమస్యలపై స్పందిస్తూ ప్రజల పక్షాన నిలుస్తూ

- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్) కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. పలు సంఘాల వారి నూతన సంవత్సర క్యాలెండర్లను వారు ఆవిష్కరించారు.అనంతరం ఇటీవల నూతనంగా ఎన్నుకోబడిన బౌరంపేట్ మల్లన్న స్వామి ఆలయ నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సభ్యులందరికీ వారు శుభాకాంక్షలు తెలియజేశారు.

శేరిలింగంపల్లి నుండి ఎన్నవరం హరికుమార్ బి ఆర్ ఎస్ పార్టీ లో చేరిక

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

తెలంగాణ భవన్ లో కేటీఆర్ సమక్షంలో రవి యాదవ్ ఆధ్వర్యంలో వివిధ పార్టీల నేతలు శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ పార్టీలో చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి డివిజన్ కి చెందిన ఎన్నవరం హరికుమార్ బి ఆర్ ఎస్ పార్టీ లో తన అనుచర గణం తో బి ఆర్ ఎస్ పార్టీ లో చేరారు. కేటీఆర్ ఆయనకి బి ఆర్ ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. బి ఆర్ ఎస్ పార్టీ పునర్వైభవం కోసం పార్టీ శ్రేణుల సమన్వయం తో చిత్త శుద్ధి తో పని చేస్తానని ఈ సందర్భంగా హరికుమార్ తెలియ జేశారు.

BRS
కారు గుర్తుకే మన ఓటు

శ్రీ కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో గొల్లపల్లి (వట్టిమల్ల) గ్రామంలో నూతన కమిటీ

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో గొల్లపల్లి (వట్టిమల్ల) గ్రామంలో నూతన కమిటీ నియమిచయడం జరిగింది అధ్యక్షుడిగా బొంగు రవి యాదవ్ కార్యవర్గ సభ్యులుగా నూనె చిన్న అంజయ్య బండ బాలకిషన్ గాజర్ల కొమురయ్య బండ పర్శయ్య లను నియమించడం జరిగింది వీరిని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బొంగు ఆమని శ్రీకాంత్ యాదవ్ ఉప సర్పంచ్ బండ గణేష్ యాదవ్ సన్మానించడం జరిగింది అలాగే శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో గొల్లపల్లి వట్టిమల్ల సర్పంచ్ బొంగు ఆమని శ్రీకాంత్ యాదవ్ ఉప సర్పంచ్ బండ గణేష్ యాదవ్ ను ఘనంగా సన్మానించడం జరిగింది అని తెలిపారు.

తెలుగుపల్లి లో ఇందిరమ్మ చీరల పంపిణీ

దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం జరుగుతుంది. అందులో భాగంగా శనివారం తెలుగుపల్లి గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ తెలుగుపల్లి సర్పంచ్ చాట్ల రమాదేవి రాములు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమ భావన సంఘం సభ్యురాలకు చీరలు అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలను పొంది ఆర్థిక అభివృద్ధికి బలోపేతం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి రుక్మారెడ్డి, ఉపసర్పంచ్ గ్యార వెంకటేష్ ,మాజీ సర్పంచ్ దగ్గు యాదయ్య, వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

vivo V29
Jan 10 2026 10:05

ఎస్ ఆర్ డి జి ఈ స్కూల్లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

- భోగిమంటలతో విద్యార్థులను అలరించిన ప్రిన్సిపల్ డాక్టర్ జానీ

నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ జనవరి 10

నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ఎస్సార్ డీజీ పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా చిన్నారులకు భోగి పండ్లు, భోగి మంటలు, ముగ్గుల పోటీలు ప్రిన్సిపల్ డాక్టర్ జానీ ఆధ్వర్యంలో నిర్వహించారు. భోగి మంటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. తల్లిదండ్రులు కూడా పాల్గొని ఆనందించారు. విద్యార్థులకు సంస్కృతి సంప్రదాయాన్ని తెలియజేయాలని ఉద్దేశంతోనే పండుగల నిర్వహిస్తున్నట్టు పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జానీ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

SR Academy
Director of SR Group of Institutions
SRI SANTHOSH REDDY

రాష్ట్రస్థాయికి ఎంపికైన పుట్టపాక జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని

నారాయణపురం నీలగిరి వార్త

టెక్నాలజీ ఎంటర్టైన్మెంట్ డిజైన్ మీడియా సంస్థ నిర్వహించిన ఇంగ్లీష్ పై పోటీ ప్రసంగంలో జిల్లా స్థాయి ప్రథమ విజేతగా నిలిచారు. నారాయణపురం మండలం పుట్టపాక గ్రామానికి చెందిన వెనిగళ్ళ విజయ్ కుమార్ చంద్రకళల కుమార్తె శృతి పాఠశాలలో ఏడవ తరగతి అభ్యసిస్తుంది. ఇటీవల భువనగిరిలో జరిగిన ఇంగ్లీష్ ప్రసంగంలో ప్రథమ స్థాయి విజేతగా నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతు మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికితీయడం కోసం సంస్థ చేపడుతున్నటువంటి కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు. తమ విద్యార్థిని జిల్లా స్థాయిలో ప్రథమ స్థాయి విజేతగా నిలవడం రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం సంతోషంగా ఉందని తెలిపారు. విద్యార్థినిని జిల్లా విద్యాధికారి పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు ఉపాధ్యాయురాలు మంజుల లు పాల్గొన్నారు.

Bharti Airtel Foundation
TED Ed Clubs

విశ్వకర్మ కార్పెంటర్ యూనియన్ అధ్యక్షునిగా బైరోజు వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా దేవులపల్లి రమేష్ చారి ఎన్నిక

నీలగిరి వార్త / మిర్యాలగూడ/ జనవరి 10

నల్గొండ జిల్లా మిర్యాలగూడలో శనివారం విశ్వకర్మ కార్పెంటర్ యూనియన్ అధ్యక్ష ఎన్నికలు జరగగా మొత్తం 663 ఓట్లు పోలయ్యాయి. అధ్యక్షుడిగా బై రోజు వెంకటాచారికి 354 ఓట్లు, ప్రధాన కార్యదర్శిగా దేవులపల్లి రమేష్ చారి కి 364 ఓట్లు పోలయ్యాయి. తన సమీప ప్రత్యర్థి పై బైరోజు వెంకన్న 74 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. దేవులపల్లి రమేష్ చారి 55 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ సంఘానికి ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు. ప్రతి ఒక్క సభ్యునికి అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కరిస్తామని సంఘ అభివృద్ధికి తోడ్పడతామని తెలిపారు. తమకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, నాయకులు,యువకులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధి ఉపాధిహామి పథకాన్ని రద్దు చేసే కుట్ర

- కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో నిరసన కార్యక్రమాలు

- డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య

నీలగిరి వార్త, సూర్యాపేట:-

మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నీరుగార్చే విధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రలు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గుడిపాటి నరసయ్య అన్నారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత స్వతంత్ర పోరాటంలో అహింసా మార్గంలో, సత్యాగ్రహమే ఆయుధంగా బ్రిటిష్ పాలనపై పోరాటం చేసిన జాతి పిత మహాత్మా గాంధీ పేరును ఉపాధి హామీ పథకం నుండి తొలగించి విబ్జిరాంజీ అనే కొత్త పేరు పెట్టడమే కాకుండా పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం దెబ్బతీసే విధంగా చేస్తూ బిజెపి ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతుందని ఆయన అన్నారు. యూపీఏ ప్రభుత్వంలో సోనియాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టారని, గ్రామీణ ప్రాంతాల ప్రజలు పట్టణాలకు వలసలు పోకుండా, వారు నివసించే గ్రామంలోనే పని కల్పించే విధంగా పార్లమెంట్లో చట్టం చేసి ప్రతి రాష్ట్ర ప్రభుత్వం కూడా అమలు చేసే విధంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొని వచ్చిందని ఆయన అన్నారు. కానీ బీజేపీ ప్రభుత్వం కేంద్రం 60% రాష్ట్రం 40% నిధులు భరించాలనే మార్పులు చేయడం వల్ల ఈ పథకాన్ని రాష్ట్రాలకు భారంగా మారి రద్దు చేసే అవకాశం ఉందని అన్నారు. కార్పొరేటు సంస్థలకు మేలు చేసే విధంగా గ్రామీణ కూలీలు పట్టణాలకు వలస పోయే విధంగా కేంద్రం పథకంలో మార్పులు చేసిందని ఆయన అన్నారు.

SANGATHAN SRIJAN ABHIYAN
సంగఠన్ సృజన్ అభియాన్
Telangana

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి ఆదేశాల మేరకు జనవరి 20 నుంచి మోడి ప్రభుత్వం యొక్క కుట్రలకు వ్యతిరేకంగా సూర్యాపేట జిల్లాలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామీణ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని పథకాన్ని తిరిగి తీసుకొని వచ్చేవరకు ఈ పోరాటాన్ని కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అంజద్ అంజలి, మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, ఎస్సీ సెల్ రాష్ట్రనాయకులు చింతమల్ల రమేష్, నాగుల వాసు, కుమ్మరికుంట్ల వేణుగోపాల్, రావుల రాంబాబు అక్కినపల్లి జానయ్య, నీడ్స్ సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి గురుకుల పాఠశాలలో దరఖాస్తుల ఆహ్వానం

- గురుకుల ప్రిన్సిపాల్ శౌరిల్ల.

నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సాంఘిక, గిరిజన, వెనుకబడిన, తరగతుల బీసీ జనరల్ గురుకుల విద్యాలయంలో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల ప్రక్రియ దరఖాస్తు తేదీ: 21-01-2026 చివరి దశకు చేరుకుంది. ఈ నేపథ్యంలో శనివారం నాడు కొండమల్లేపల్లి సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శౌరిల్ల గురుకులాలలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలిపిన వివరాల ప్రకారం ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారిని విద్యా రాణి ఆదేశాల మేరకు కొండమల్లేపల్లి మండల పరిధి ప్రాంతాలలో విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఒక సువర్ణ అవకాశము కల్పించిదన్నారు. 5వ తరగతిలో ప్రవేశం తో పాటు 6 నుండి 9 వ తరగతిలో మిగిలి ఉన్న ఖాళీల భర్తీకి ప్రభుత్వము నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. కేవలము చదువు మాత్రమే కాకుండా విద్యార్థుల్లోని నైపుణ్యతను పెంచేందుకు ఇక్కడ ప్రత్యేక శిక్షణ ఇస్తారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఇంగ్లీష్ మీడియం బోధన ఉచిత వసతి పౌష్టిక ఆహారము అందించడము ఈ సంస్థల ప్రత్యేకత అని పేర్కొన్నారు. పేద మధ్య తరగతి విద్యార్థులకు ఇదొక గొప్ప సువర్ణ అవకాశం అని తెలిపారు. దరఖాస్తు చివరి తేదీ జనవరి 21-2026, పరీక్ష తేదీ ఫిబ్రవరి 22-01-2026 (ఉదయం 11 నుండి 1 వరకు) కొనసాగుతుందని తెలిపారు. గురుకుల దరఖాస్తుల ప్రభుత్వము వెబ్సైట్ అధికారిక పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఒక ఫోన్ నెంబర్ పై ఒకే దరఖాస్తు కు మాత్రమే అనుమతి ఉంటుంది కాబట్టి వివరాలు నమోదు చేసేటప్పుడు జాగ్రత్త వహించాలన్నారు. గడువు సమీపిస్తున్న తరుణంలో వెబ్ సైట్స్ ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది కాబట్టి చివరి నిమిషం వరకు వేచి చూడకుండా అర్హులైన

TGSWRS/Jr.COLLEGE(G)
- Kondamallepally
M.SHOURILU
PRINCIPAL

విద్యార్థుల తల్లిదండ్రులు వెంటనే ఆన్లైన్ దరఖాస్తులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

శివ సాయి రైస్ మిల్లు పై దుష్ప్రచారం తగదు

నీలగిరి వార్త, సూర్యాపేట:-

శివ సాయి రైస్ మిల్లు పై దుష్ప్రచారం తగదని నిర్వహకులు మురళీధర్, శ్రీకాంత్ అన్నారు. తాము సూర్యాపేటలో శివసాయి రైస్ మిల్లు ను 15 సంవత్సరాల కాలం పాటు లీజుకు తీసుకుని నడిపిస్తున్నామని తమపై రాజేష్ అనే మిర్యాలగూడ కు చెందిన ఆర్థికపరమైన నేర చరిత్ర కలిగిన వ్యక్తి తమ పరువు తీసే విధంగా దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రైతుల వద్ద నుంచి తాము ఏటువంటి ధాన్యం కొనుగోలు చెయ్యలేదని అన్నారు. అలాంటప్పుడు రైతులకు డబ్బులు చెల్లించాలని ఆరోపణలో ఏ మాత్రం వాస్తవం లేదని, కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. శుక్రవారం రైస్ మిల్లు వద్ద హంగామా చేసిన వారు రైతులు కాదని, కమిషన్ వ్యాపారులు పంపి మిల్లు వద్ద గొడవ చేస్తున్నారని అన్నారు. తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సూర్యాపేట పోలీస్ స్టేషన్ లో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

MAHAA NEWS
tv9 తెలుగు
TV5 NEWS
NTV
ABN ఆంధ్రజ్యోతి
TS10
HIT TV
SUBSCRIBE

గోగువారిగూడెం లో బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఈశ్వర బంధం

నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ జనవరి 10

మిర్యాలగూడ మండలం గోగవారిగూడెంలో కొండ సైదమ్మ అకస్మాత్తుగా మరణించగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మరొకసారి దాతృత్వం చాటుకున్నారు. ఈశ్వర బంధం కార్యక్రమంలో భాగంగా 200 మందికి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు ఉట్ల వెంకటేశ్వరరావు, బొడ్డు సోమలింగం, జంగా వెంకన్న యాదవ్, దైద మురళీమోహన్, దైద సుదర్శన్, కొండల్, దొంగరి నాగరాజు, కొత్తోజు శ్రీనివాస్ చారి, దైద రాంబాబు, గ్రామపంచాయతీ వార్డు మెంబర్స్ భోగి వెంకటయ్య, పగిడి సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించిన ఈఎల్ వి భాస్కర్ పౌండేషన్: చైర్మన్ భాస్కర్

గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, జనవరి 10:

గట్టుప్పల్ మండలం తేరటుపల్లి గ్రామానికి చెందిన ఓర్సు వెంకన్న పొలంలో వ్యవసాయ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు గాయపడ్డారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగు దిండ్ల భాస్కర్ శనివారం హాస్పిటల్ చేరుకొని వెంకన్న ఆరోగ్య పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు. హాస్పటల్ నుండి డిశ్చార్జ్ అయ్యేంతవరకు వైద్య ఖర్చులు అన్ని విధాలుగా ఆదుకుంటానని బాధితులకి భరోసా కల్పించి ధైర్యం చెప్పారు. అదేవిధంగా కారు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న అదే గ్రామానికి చెందిన ఓర్సు ప్రభాకర్ ను పరామర్శించి వైద్య ఖర్చులు నిమిత్తం 25 వేల ను ఆర్థిక సహాయంగా అందజేశారు. వీరి వెంట ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్, ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

ఒక్కరోజులో నే హామీని పూర్తిచేసిన ఈఎల్ వి భాస్కర్ ఫౌండేషన్

గట్టుపల్ , నీలగిరి వార్తా ప్రతినిధి, జనవరి 10:

నాంపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఇచ్చిన హామీని 24 గంటల్లోనే పూర్తి చేసి తన మాటను నిలుపుకున్నారు ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ ఈ ఎల్ వి భాస్కర్. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం లో కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న నీటి సమస్యను కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు, విద్యార్థులు ఫౌండేషన్చైర్మన్ భాస్కర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఒక్క రోజులోనే మీ సమస్యను పరిష్కరిస్తానని విద్యార్థులకు ఇచ్చిన హామీ లో భాగంగా శనివారం బోరుబండిని పంపించి కళాశాలలోబోరును వేయించారు. నీరు సమృద్ధిగా పడటంతో కళాశాల సిబ్బంది, ఫౌండేషన్ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ , సిబ్బంది ఈ ఎల్ వి భాస్కర్, డైరెక్టర్ అశోక్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు దామెర సహదేవ్, పానగంటి మహేష్ గౌడ్, తల్లోజు ప్రవీణ్ , నలిమెల నరేష్, కళాశాల అధ్యాపకులు, మొగుదల నరసింహా, ఎండీ జానీ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ కారుల హామీలను వెంటనే అమలు చేయాలి

- ఉద్యమకారులు సంఘటితంగా పోరాడాలి- టిజెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం
- టి యు జెఏసి రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల ప్రఫుల్ రాం రెడ్డి

నీలగిరి వార్త, సూర్యాపేట:-

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధనలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమ కారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు ఉద్యమకారులు సంఘటితంగా పోరాడాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం, తెలంగాణ ఉద్యమ కారుల జెఏసి రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి , ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ ఉద్యమ కారుల జెఏసి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, జెఏసి జిల్లా ఇంచార్జీ పిడమర్తి లింగయ్య అధ్యక్షతన రాష్ట్ర మహాసభ జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అమరుల త్యాగాల పునాదులపై తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని ఏ ఒక్కరి వలనో ఏర్పాటు కాలేదని తెలిపారు.

తెలంగాణ ఉద్యమకాలకు సంక్షేమ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయుటకు ప్రభుత్వం కమిటీ వేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో 1200 మంది అమరులైతే 400 మందినే గత ప్రభుత్వం ఆదుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. సూర్యాపేట ప్రాంతం ఎంతో చైతన్యవంతమైందని పేర్కొన్నారు. ఉద్యమకారుల హామీలను అమలు చేయకపోతే అసెంబ్లీను ముట్టడించాలని హెచ్చరించారు. అరుణోదయ సాంస్కృతిక మండలి విమలక్క మాట్లాడుతూ వ తెలంగాణ సాయుధ పోరాటం తరహాలో ఉద్యమించాలని తెలంగాణ ఉద్యమ సాధనలో పాల్గొన్న ఉద్యమకారులను జంగు సిపాయి ఉద్యమ కారులుగా గుర్తించాలని, ఉద్యమకారులపై ఉన్న కేసులను వెంటనే ఎత్తివేయాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నిరంకుశ ఉపా చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని, తెలంగాణ ఉద్యమ చరిత్రను పాఠ్యాంశంను చేర్చాలని, మారోజు వీరన్న స్మృతి వనంను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రంలో టి యు జెఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రన్న ప్రసాద్, రాష్ట్ర అధికార ప్రతినిధి కంచర్ల బద్రి, చారువాక, జర్నలిస్ట్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ బైరాగి, తెలంగాణ కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు వేముల యాదగిరి, తెలంగాణ ఉద్యమ కారులు చెరుకు సుధాకర్, బహుజన గాయకురాలు విమలక్క, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ తాడోజు వాణి,సిఇవో తాడోజు శ్రీకాంత్ రాజు, డాక్టర్ పృథ్వి రాజ్ యాదవ్, తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు కె, ధర్మార్జున్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోవర్ధన్, ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి పొడుగు శ్రీధర్, ఉద్యమకారుల మహిళా వేదిక రాష్ట్ర కన్వీనర్ బాకారం లావణ్య, బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ భద్ర బోయిన సైదులు, ఉద్యమకారుల జెఏసి నాయకురాలు గోనె విజయ, కట్ట రాజన్న, యూసుఫ్ షరీఫ్, దయాకర్, ఎస్ కే సయ్యద్, గాయకులు దరువు అంజన్న,సురేష్ మహాజన్,సుక్క రామనర్సయ్య,తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ ఉద్యమ కారుల హామీలను వెంటనే అమలు చేయాలి

- కర్ల రాజేష్ అమాయకుడు ఇల్లీగల్ కస్టడీలో చిత్రహింసలకు గురికావడంవల్లనే మరణించాడు
- చిలుకూరు,ఎస్సైసురేష్ రెడ్డిని కాపాడుతున్నది కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి"మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, లే!!!- మీరు భవిష్యత్తులో రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదు- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 10

మునగాల:కర్ల రాజేష్ సంతాప సభను కోదాడ పట్టణంలోని గాంధీనగర్ లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏపురి రాజు మాదిగ ఎం ఎస్ పి, జిల్లా అధికార ప్రతినిధి అధ్యక్షతన జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..కర్ల రాజేష్ లాంటి సంఘటన రాష్ట్రంలో ఎక్కడ జరగొద్దు అంటే కర్ల రాజేష్ సంఘటనలో నిందితులను వదిలిపెట్టేది లేదు. కర్ల రాజేష్ అమాయకుడు, ఇల్లీగల్ కస్టడీలో చిత్రహింసలు గురికావడంవలనే మరణించాడు. కర్ల రాజేష్ కు మోపబడ్డ నేరానికి సంబంధం లేదనేది అతను అమాయకుడనేది చిలుకూరు ఎస్ఐ సురేష్ రెడ్డి రిమాండ్ రిపోర్టులోనే ఉన్నది. చిలుకూరు ఎస్సై పైన చర్య తీసుకోవడంలో కోదాడ డీఎస్పీ మరియు సూర్యాపేట జిల్లా ఎస్పీల నిర్లక్ష్యం ఉన్నది. కర్ల రాజేష్ మృతి కి కారణమైన ఏ ఒక్కరిని వదిలి పెట్టేది లేదు.సురేష్ రెడ్డినీ కాపాడుతున్నది కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మరియు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి లే! వీరు భవిష్యత్తులో రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదు.మాదిగలంటే పోలీసులకు, రాజకీయ నాయకులకు చిన్న చూపు ఉంది. ఇటీవల సూర్యాపేట జిల్లా పరిధిలోనే జరిగిన మాలలపై రెడ్డిల దాడి సంఘటనలో ఎస్పీ గారు ప్రత్యక్షంగా వెళ్ళిండు. కాని కర్ల రాజేష్ విషయంలో మాత్రం రాలేదు.ఇప్పటివరకు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, కమ్యూనిస్టులు ఏ ఒక్క పార్టీకి సంబంధించిన జిల్లా అధ్యక్షుడు కర్ల రాజేష్ కుటుంబం వద్దకు రాలేదు. దీన్ని మరింత శక్తివంతమైన ఉద్యమంగా మలుస్తాం.ఈ నెల 17న సూర్యాపేటలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహిస్తాం.రాష్ట్రకార్యవర్గ సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తాం. సూర్యాపేట జిల్లాను అతిలకుతలం చేసి అయిన కర్ల రాజేశం మృతికి కారణమైన పోలీసులకు శిక్ష పడేలా ముందుకు వెళ్తాం అని అన్నారు.ఈసంతాప సభలో కోదాడ నియోజకవర్గం పరిధిలోని వివిధ మండలాల మాదిగ ప్రజలు, వివిధ పార్టీలోని మాదిగలు, ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.కార్యక్రమంలో డాక్టర్ గోవిందు నరేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ తెలంగాణరాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సూర్యపేట జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ, ఎమ్మెస్ పి రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు, యలమర్తి రాము, వడ్డేపల్లి కోటేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు కుడుముల శ్రీను, గంధం పాండు, గంధం యాదగిరి, చీమ

శ్రీనివాసరావు, కర్ల సుందర బాబు,గుండెపంగు రమేష్ , కర్ల కాంతా రావు, కాంపాటి పుల్లయ్య, ఎమ్మెస్ పి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చింత వినయ్ మాదిగ, కొత్తపల్లి అంజయ్య,పాతకోట్ల నాగరాజు, కుక్కల కృష్ణ, లంజపల్లి శ్రీను, పిడమర్తి పెద్ద వెంకట్రావు, మల్లెపంగు సూరి, పిడమర్తి చిన్న వెంకట్రావు, కొండపల్లి సూర్య ప్రకాష్, ఆకారపు కొండలు, మొలుగూరి సైదులు, సిద్దెల శీను, బైరపాక విజయ్, బొర్ర సునీల్, దాసరి రవి, పంది సాయి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వం

- రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- అర్హులైన పేదలకు రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు
- ఏదులాపురం మున్సిపాలిటీనీ మోడల్ గా తీర్చిదిద్దుతాం

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 10:

పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రి శనివారం ఏదులాపురం మున్సిపాలిటీలో పర్యటించి బారుగూడెంలో 24 లక్షల 27 వేల రూపాయలతో, గొల్లగూడెంలో 37 లక్షల 20 వేల రూపాయలతో, నాయుడు పేటలో 44 లక్షల 50 వేల రూపాయలతో, నడిమితండ లో 77 లక్షల 10 వేల రూపాయలతో, జలగం నగర్ లో 29 లక్షల 30 వేల రూపాయలతో, ఆటోనగర్ లో 17 లక్షల 20 వేల రూపాయ లతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు. నాయుడు పేటలో 26 లక్షల 30 వేల రూపాయలతో చేపట్టిన కమ్యూనిటీ హాల్ పునరుద్ధరణ పనులను, మహబూబాబాద్ క్రాస్ రోడ్డు జంక్షన్ వద్ద 7 లక్షల 40 వేల రూపాయలతో నిర్మించనున్న బస్ షెల్టర్ నిర్మాణ పనులకు, 24 లక్షల 30 వేల రూపాయలతో చేపట్టిన మహబూబాబాద్ క్రాస్ రోడ్డు జంక్షన్ అభివృద్ధి నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల కాలంలో ఏదులపురం మున్సిపాలిటీ 19వ వార్డు గొల్లగూడెంలో 42 కోట్ల 26 లక్షల రూపాయలతో 14 అభివృద్ధి పనులు, పెద్దతండ గ్రామపంచాయతీలో అభివృద్ధికి సుమారు 14 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశామని అన్నారు. గత పాలకుల హయాంలో ప్రజలకు అవసరమైన మౌళిక వసతుల కల్పన పనులు చేయకుండా నిర్లక్ష్యం చేశారని అన్నారు. రాబోయే సంవత్సరం కాలంలో ఏదులాపురం మున్సిపాలిటీ ను మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని అన్నారు. మున్నేరు భారీ వరదల నేపథ్యంలో ఇక్కడి ప్రజలు ఇబ్బందులు పడ్డారని, వర్షాకాలం నాటికి మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మిస్తామన్నారు. 20 ఏళ్లుగా ఆటోనగర్ ప్రాంతంలో మౌళిక వసతుల కల్పన లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వారం రోజుల వ్యవధిలో మరో

2 రోడ్లు ఆటోనగర్ కు మంజూరు చేస్తామని, ప్రతి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసే బాధ్యత తాను తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి మాట నెరవేరుస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పేదలకు సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశామని అన్నారు. గత పాలకులకు పేదలకు ఇండ్లు అందించాలనే ఆలోచన రాలేదని , ఇందిరమ్మ ప్రభుత్వం మొదటి విడతలో 4.5 లక్షలు ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే మూడు విడతలలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు రాజకీయాలకతీతంగా అందిస్తామని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రతి సోమవారం ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా నిధులు విడుదల చేస్తున్నామని అన్నారు. ఇంటి స్థలాలు లేని నిరుపేదలను ఎంపిక చేసి ప్రభుత్వ స్థలాలు ఎక్కడ అందుబాటు లో ఉన్నా కూడా పారదర్శకంగా పంపిణీ చేస్తామని అన్నారు. రాబోయే ఏప్రిల్ నెల నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేసే ప్రభుత్వాన్ని ప్రజలు పూర్తి స్థాయిలో ఆశీర్వదించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఆర్ అండ్ బి ఎస్ ఈ యాకోబు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం రూరల్ మండల తహసిల్దార్ రాంప్రసాద్, మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మన్ననలను పొందిన మిఠాయి పొట్లంసుధాబ్యాంకు వైస్ చైర్మన్ కక్కిరేణి చంద్రశేఖర్

నీలగిరి వార్త, సూర్యాపేట:-

ఏడాది కాలంగా ప్రజల మన్ననలను పొందిన మిఠాయి పొట్లం ను పట్టణ ప్రజలు అదే తరహాలో ఆదరించాలని సుధాబ్యాంకు వైస్ చైర్మన్ కక్కిరేణి చంద్రశేఖర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్ కు శనివారం నూతన ఆవరణం లోకి మార్చబడిందని నాణ్యతగల నేతి మిఠాయి లకు చిరునామాగా మిఠాయి పొట్లం నిలిచిందని తెలి పారు. నిర్వహకులు దొడ్డి లక్ష్మీ నారాయణ,పాలవరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాణ్యమైన వివిధ రకాల మిఠాయి పొట్లాలను వినియోగదారుల కు అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్ రాచకొండ శ్రీనివాస్, ఎల్గూరి పాండు, ఉప్పల శ్రవణ్ కుమార్, మంచాల శ్రీనివాస్ గుప్త, పలువురు వ్యాపారులు, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

TO-LET
94900 23657
Balaji

పీఎం కిసాన్ ఫార్మర్ రిజిస్ట్రీపై అవగాహన సదస్సు

నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ జనవరి 10

శనివారం మిర్యాలగూడ మండలంలోని వెంకటాద్రిపాలెం, తుంగపాడు, శ్రీనివాస్ నగర్,, మిర్యాలగూడ రైతు వేదికలలో రైతులకు పీఎం కిసాన్ ఫార్మర్ రిజిస్ట్రీ పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సైదా నాయక్, ఏ డి ఏ ఇన్చార్జ్, రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ (రైతు నమోదు) చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం నుండి రైతులకు అందించే అన్ని పథకాలు ఇకపై ఫార్మర్ రిజిస్ట్రీ నెంబర్ ఆధారంగా అమలు చేయబడతాయని, అందువల్ల రైతు సోదరులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా లబ్ధి పొందాలంటే వెంటనే నమోదు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ షఫీ , సంబంధిత సిబ్బంది, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

జయ స్కూల్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

నీలగిరి వార్త, సూర్యాపేట:-

జయ ఒలంపియాడ్ పాఠశాలలో శనివారం సంక్రాంతిసంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలలో పాఠశాల విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని, పాఠశాల ప్రాంగణాన్ని రంగు రంగుల ముగ్గులతో అలంకరించారు. పోటీలో దాదాపు500 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. పోటీ అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కరస్పాండెంట్ జయ వేణుగోపాల్,డైరెక్టర్లు జెల్లా పద్మ మరియు బింగి జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులకుచదువులు ఆటపాటలే కాకుండా సంస్కృతి సాంప్రదాయాలు మరియు పండుగల విశిష్టతల గురించి తెలుసుకొనుటకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగ పడతాయని పేర్కొన్నారు.

ప్రతి ఒక్కరు కృషి చేయాలి - కే.వెంకటేశ్వర్లు

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలో జరుగుతున్న రైల్వేసైడింగ్ పని స్థలాలను ఏరియా జీఎం ఎన్.రాధాకృష్ణతో కలిసి డైరెక్ట్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కే.వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి ప్రతి ఒక్కరు అంకితభావంతో కృషి చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ అంకితభావంతో కృషి చేసినప్పుడే లక్ష్యాలను చేరుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం జీ.ఎల్ ప్రసాద్, సివిల్ ఎస్.ఈ శ్రీధర్, ఏరియా సర్వే ఆఫీసర్ దేశాయి సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య. మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ మైనారిటీ సీనియర్ నాయకులు సాద్ బాబా సతీమణి శనివారం రాత్రి మృతి చెందరు. మరణ వార్త తెలుసుకున్న బెల్లంపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సాద్ బాబా గృహానికి చేరుకుని మృత దేహం వద్ద నివాళులు అర్పించారు. బాధిత కుటుంబానికి చిన్నయ్య ప్రగడ సానుభూతి తెలిపారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

'ఫోన్ పే' చేస్తేనే ఇసుకకు అనుమతి? పోలీసుల తీరుపై విమర్శలు

నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం..

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో ఇసుక అక్రమ దందాను పోలీసులు ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బంకులో ఫోన్ పే చేస్తేనే ట్రాక్టర్లను వదులుతున్నారని, తమకు నచ్చిన వారు ఫోన్ చేస్తే గేటు వద్ద ఉన్న వాహనాలను కూడా పంపుతున్నారని సమాచారం. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక తెచ్చుకుంటున్న వారిని వేధిస్తూ, కేసులు పెడతామని బెదిరిస్తుండటంతో లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..

POLICE STATION

సూర్యాపేట తరలివెళ్లిన ఉద్యమకారులు

నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్లను పరిష్కరించాలని చేపట్టిన చలో సూర్యాపేట కు నేలకొండపల్లి మండలం నుంచి భారీ ఎత్తున తరలివెళ్లారు. సూర్యాపేట లో జరిగే బహిరంగ సభకు శనివారం మండల కేంద్రంలో వాహన ర్యాలీని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు జెండా ఊపి ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. ఉద్యమకారుల న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. ఉద్యమకారుల పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డు, ఏర్పాటులో నిర్లక్ష్యం ను సహించేది లేదని హెచ్చరించారు. ఉద్యమకారులకు స్థలం ఇంటి నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డె జగన్, మందడి వెంకటేశ్వర్లు, తీగ రాములు, మేకల వెంకటేశ్వర్లు, కాకామాను మల్లిఖార్జున్వు, అంబటి వెంకటేశ్వర్లు, బోయిన రామనాథం, గుగులోత్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శంకరగిరి తండా గ్రామం లోనాటు సారా ను పట్టుకున్న ఎక్సైజ్ అధికారులు

నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం శంకరగిరి తండ గ్రామంలో నాటు సారా తయారు చేస్తున్న వారిని ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు...కొంతకాలంగాధరావత్ పార్వతి బెల్లం అక్రమ రవాణా చేస్తూ శంకరగిరి తండాలో పలువురికి నాటు సారా తయారీదారులకు అమ్ముతున్నారు.... అలాగే తన ఇంట్లో నాటు సారా తయారుచేసి ఇతర గ్రామాలకు సరఫరా చేస్తుంది.. ఆ గ్రామం లో ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించి ఆమె ను పట్టుకున్నారు. ఈ దాడుల్లో ఎక్స్చేంజ్ సిఐ,ఎస్ఐ,సిబ్బంది పాల్గొన్నారు.

బిపఏప అవార్డు- 2026 అందుకున్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- కలెక్టర్ కు ప్రధానం చేసిన మంత్రి శ్రీధర్ బాబు

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 10

ప్రపంచ స్థాయి విద్యా సంస్థ బిట్స్ పిలాని అందించే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన యంగ్ అలమ్నస్ అచీవ్‌మెంట్ అవార్డ్స్ 2026 ను ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అందుకున్నారు. శనివారం హైదరాబాద్ క్యాంపస్ బిట్స్ పిలాన్ ఇన్స్టిట్యూట్ నందు జరిగిన గ్లోబల్ సమ్మిట్ లో యంగ్ అలమ్నస్ అచీవ్‌మెంట్ అవార్డ్ 2026 (వైఏఏఏ) ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర సమాచార, సాంకేతికత, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్, పరిశ్రమలు, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతులమీదుగా అందుకున్నారు. యువ వయసులోనే పరిపాలనా రంగంలో అసాధారణ ప్రతిభను ప్రదర్శిస్తూ, ప్రజా సేవలో నూతన ఆలోచనలతో కూడిన పా లన అందిస్తున్నందుకు గాను ఈ అరుదైన గౌరవానికి ఆయనను ఎంపిక చేసినట్లు బిట్స్ పిలాని అలుమ్ని రిలేషన్స్ కమిటి అధికారికంగా ప్రకటించింది. దేశవ్యా ప్తంగా మాత్రమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన బిట్స్ పిలాని ప్రతి సంవత్సరం అత్యంత కఠినమైన ఎంపిక ప్రక్రియ ద్వారా కొద్ది మంది అలు మ్నీలకే ఈ అవార్డును ప్రదానం చేస్తుంది. విద్యాభ్యాసం పూర్తయ్యాక తక్కువ కాలం లోనే తమ రంగాల్లో విశేష విజయాలు సాధించి, సంస్థకు గర్వకారణంగా నిలిచిన అలుమ్నీలను గుర్తించి ఈ అవార్డును బిట్స్ పిలాని వారు అందిస్తున్నారు.

అంగరంగ వైభవంగాసంక్రాంతి ముగ్గుల పోటీలు

నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో నేలకొండపల్లి మండల అధ్యక్షులు దోస పాటి కల్పన అధ్యక్షతన సంక్రాంతి ముగ్గల పోటీలు అంగరంగ వైభవంగా జరిగాయి...కొరట్ల గూడెం ఆంజనేయస్వామి దేవాలయంలో నిర్వహించటం జరిగినది.. .ఈ కార్యక్రమానికి సంతూరు వారి సౌజన్యంతో ఉదయ సాయి ఏజెన్సీ ప్రొప్రైటర్ మాటూరి సుబ్రహ్మణ్యం సంతూర్ ప్రొడక్ట్స్ అందజేయడం జరిగినది ఈ ముగ్గుల పోటీ కార్యక్రమంలో 65 మంది మహిళలు , 80 మంది మహిళలు పాల్గొన్నారు ఫస్ట్ ప్రైజ్ ఆర్ సుస్మితా రాణి బ్రీఫ్ కేస్ ముఖ్య అతిథి ఇంటర్నేషనల్ కార్పొరేటివ్ అడ్మినిస్ట్రేషన్ వైస్ ప్రెసిడెంట్ రేగురి హనుమంతరావు న్యాయ నిర్ణీత ఇంటర్నేషనల్ డైరెక్టర్ అడ్వకేట్ కొత్త వెంకటేశ్వరరావు చేతుల మీదుగా అందజేయడం జరిగినది. సెకండ్ ప్రైస్ పి భవాని త్రీ పీస్ కిషన్ సెట్టు ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గోళ్ళ రాధాకృష్ణ మూర్తి ఏఎస్ఐ మల్లయ్య అందజేసినారు.. థర్డ్ ప్రైజ్ టి రోజా ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ రేగూరి వాసవి కొరట్ల గూడెం గ్రామ సర్పంచ్ కొత్తపల్లి త్రివేణి అందజేశారు..,కన్సోలేషన్ బహుమతులు 10 రీజియన్ చైర్మన్ గోళ్ళ నరసింహారావు జోన్ చైర్మన్ డాక్టర్ నాగబండి శ్రీనివాసరావు , పాస్ట్ ప్రెసిడెంట్స్ బోనగిరి రామసేసయ్య, దోసపాటి చంద్రశేఖర్, కొత్త కరుణ, తెల్లాకుల అశోక్, జయశ్రీ, కొత్త నవ్య, షరాబు పవన్, అత్తులూరి నాగలక్ష్మి, కురువెల్ల స్వాతి, దేవరశెట్టి స్రవంతి, దోసపాటి కళ్యాణి, చేతుల మీదగా అందజేశారు 67 మంది పార్టిసిపేషన్కు సంతూర్ ప్రొడక్ట్స్ సంతూర్ కంపెనీ ఆఫీసర్స్ పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదాల అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు కొత్తపల్లి సుబ్బయ్య ఉప సర్పంచ్ బచ్చలకూరి వెంకట్ రావమ్మ వార్డ్ మెంబర్స్ బాజా శ్రీనివాసరావు వసుంధర కాలేజ్ టీచర్స్ ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ చేతుల మీదుగా ఇవ్వటం జరిగినది ఈ కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరిని ఉమ్మడి ఖమ్మం జిల్లా క్లబ్ గవర్నర్ చారుగుల్ల శ్రీనివాస్ , అంతర్జాతీయ అధ్యక్షులు సిద్ధ సూర్యప్రకాష్ ఫోన్ ద్వారా అభినందనలు తెలియజేశారు...

ప్రణాళికా బద్ధంగా గంగా గార్డెన్ అభివృద్ధి

- ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సనత్ కుమార్. - ట్రస్ట్ పూర్తి స్థాయి కమిటీ ఎన్నిక.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నగరంలోని ల్యాండ్ మార్క్ హోటల్ లో వరంగల్ జిల్లా గంగపుత్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్,టి సనత్ కుమార్ అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం జరిగింది.ఈ సమావేశానికి జిల్లా గంగపుత్ర సంఘం అధ్యక్షులు పాక ఓం ప్రకాష్, కార్యదర్శి పాక వెంకటేశ్వర్లు, వరంగల్ పట్టణ అధ్యక్షులు తత్తరి లక్ష్మణ్ హాజరు కాగా,ఇట్టి సమావేశంలో గంగా గార్డెన్ అభివృద్ధి , భవిష్యత్తు కార్యాచరణ, ట్రస్ట్ కమిటీ నియామకం తదితర అంశాలపై విస్తృత స్థాయి లో చర్చించడం జరిగింది. గంగా గార్డెన్ ను ప్రణాళిక బద్ధంగా దశలవారీగా అభివృద్ధి పథంలో తీసుకుపోవుటకు నిర్ణయం తీసుకున్నారు. అనంతరం ఈ సమావేశం లో గంగపుత్ర ట్రస్ట్ కు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ట్రస్ట్ వైస్ చైర్మన్ గా డాక్టర్ పిల్లి సాంబశివరావు, కార్యదర్శి గా చెరుకు సత్యం, జాయింట్ సెక్రటరీ గా గుంటి కొమురెల్లి,జాయింట్ సెక్రటరీ టూ గా దగ్గుల శంకర్, కోశాధికారిగా పద్మ మహిపాల్, కార్యవర్గ సభ్యులుగా పాక ఓంప్రకాష్,పాక వెంకటేశ్వర్లు, పిండి విజయకుమార్, తత్తరి రాజానంద్, తత్తరి లక్ష్మణ్, కుర్న వెంకటేశ్వర్లు, ఎన్ విజయ్ కుమార్, ఆర్ లక్ష్మణ్ సుధాకర్, డాక్టర్ పొక్కుల ప్రవీణ్ ను ఎన్నుకున్నారు. అడ్వైజరి కమిటీ కి గోపు సుధాకర్,టి హనుమంతు, పిండి బాబన్న, పిండి కుమారస్వామి, పాత్కాల రమేష్ ,ఎన్ వెంకటేశ్వర్లు, చేతి శ్రీనివాస్, తులసి కళ్యాణి, క్రాంతి కుమార్, పాక శ్రీధర్ లను హాజరైన అందరి సమక్షంలో చర్చించి ఆమోదించి ఎన్నుకున్నారు.

మోడీ విధానాలతో రైతు కార్మికుల పరిస్థితి అగమ్యగోచరం

- రైతు వ్యతిరేక నూతన విత్తన,విద్యుత్తు చట్టాలను ఉపసంహరించాలి.
- 29 కార్మిక చట్టాలను కొనసాగించాలి.
- వి బి జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి.
- ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్
- .రైతు కార్మిక వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో
- నిరసన.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలతో రైతుల కార్మికుల పరిస్థితి ఆందోళన కరంగా మారిందని తక్షణమే నాలుగు లేబర్ కోడ్స్, నూతన విత్తన, విద్యుత్తు చట్టాలను, వి బి జి రామ్ జి పథకాన్ని ఉపస ంహరించాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. శనివారం అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్), అఖిలభారత కార్మిక సంఘాల వేదిక (ఏఐసిటియు), అఖిలభారత వ్యవసాయ కార్మిక సమాఖ్య (ఏ ఐ ఏడబ్ల్యూఎఫ్) ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక కర్షక కూలీల వ్యతిరేక చట్టాలను వ్యతిరేకిస్తూ తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో భారీ రాస్తారోకో నిర్వహించి నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రైతాంగం ఆరుగాలం కష్టించి పంటలు పండిస్తున్న సరైన ధర లేక మార్కెట్ దోపిడీకి గురై దివాలా తీస్తూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అలాంటి రైతాంగాన్ని కాపాడటానికి పంటల మద్దతు ధర చట్టం చేయకుండా తాత్సారం చేస్తూ రైతులకు హాని కలిగించే విధంగా ఇతర కంపెనీలకు కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూరే విధంగా నూతన విత్తన చట్టాన్ని అలాగే కేంద్ర విద్యుత్ చట్టాన్ని తీసుకురావడం అన్యాయం అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు కనీసం వంద రోజులు ఉపాధి కల్పించే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని సైతం సరిగ్గా అమలు చేయకుండానే వికసిత్ భారత్ జి రామ్ జి పథకంగా మార్చి గత చట్టానికి తూట్లు పొడిచిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇలాంటి విధానాలను మానుకోవాలని లేకపోతే ప్రజా పోరాటాలతో తగిన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు. ఏఐసిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి మాట్లాడుతూ కార్మిక వర్గానికి ఎంతో ఉపయోగకరంగా ఉండే 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకురావడంతో కార్మిక హక్కులను హరించి పెట్టుబడుదారులకు అనుకూలంగా మార్చినట్లు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక హక్కులను కాపాడుతామని చెప్పి అధికారంలోకి వచ్చి ఇలాంటి కార్మిక వ్యతిరేక విధానాలు తీసుకురావడం దారుణం అన్నారు ఇప్పటికైనా అలాంటి చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఏఐసిటియు రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నర్ర ప్రతాప్ ఏఐకేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబా బాబురావు ఏఐసిటియు జిల్లా అధ్యక్షుడు సుంచు జగదీశ్వర్ జిల్లా ఉపాధ్యక్షుడు మాలోత్ సాగర్ కార్మిక రైతు సంఘాల జిల్లా నాయకులు తాటికాయల రత్నం ఐతం నాగేష్ గణిపాక ఓదెలు మహమ్మద్ మహబూబ్ పాష మహమ్మద్ మాశూక్ ఎగ్గని మల్లికార్జున్ మాలి ప్రభాకర్ జక్క అశోక్ మార్త నాగరాజు మార్తసుధ యాదగిరి లతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామి పథకం
VBG. RAM.G పథకాన్ని ఉపసంహరించుకోవాలి
నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి
రైతుల పంటలకు మద్దతు ధర చట్టం తేవాలి
ధర్నా
AICTU - AIKF- AIAWF వరంగల్ జిల్లా కమిటి
మద్దతు ధర చెల్లించాలి
-AIKF

చిన్నపిల్లల కిడ్నాప్ పాల్పడుతున్న ముఠా అరెస్ట్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ నగరంలో చిన్నపిల్లల కిడ్నాప్లకు పాల్పడుతున్న నిందితులను కాజిపేట్ పోలీసులు టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా కలసి అరెస్ట్ చేశారు.పోలీసులు అరెస్ట్ చేసిన నిందితులు 1)కొడుపాక నరేష్ వయస్సు: 42 సంవత్సరాలు గ్రామం ఘవాపూర్ గ్రామం, పెద్దపల్లి జిల్లా, 2)వెల్పుల యాదగిరి, వయస్సు: 32 సంవత్సరాలు, నివాసం శాంతినగర్, పెద్దపల్లి టౌన్, పెద్దపల్లి జిల్లా కు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.ఈ అరెస్ట్ కు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మీడియా సమావేశం వివరాలు వెల్లడిస్తూ.గత డిసెంబర్ నెల 28వ తేదీన తెల్లవారు జామున కాజీపేట రైల్వే స్టేషన్ బయట ఫుట్ పాత్ పైన నిద్రిస్తున్న కన్నా నాయక్ కుమారుడైన 5 నెలల వయసున్న మల్లన్న అనే బాలుడిని గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసిన సంగటనలో బాలుడి తండ్రి కన్నా నాయక్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కాజీపేట పోలీసులు కేసు నమోదు చేశారు.ఈ కేసు దర్యాప్తులో భాగంగా కాజిపేట్ టాస్క్ ఫోర్స్ పోలీసులు బృందాలుగా ఏర్పడి విచారించగా నేరాస్తలం లో లభించిన ఆధారాలతో పోలీసులు అరెస్ట్ చేసిన నిందితులు ఇద్దరు ఈ రోజు ఉదయం అద్దెకు తీసుకున్న కారులో మళ్ళీ చిన్న పిల్లల్ని కిడ్నాప్ చేద్దామని ప్రయత్నిస్తున్న సమయంలో అనుమనస్పదంగా కాజీపేట రైల్వే స్టేషన్ బయట ఫూట్ పాత్ వద్ద రెక్కి నిర్వహిస్తున్న ఇద్దరు నిందితులను కాజీపేట పోలీసులు పట్టుకొని విచారించగా వాళ్లు 28 డిసెంబర్, 2025 రోజున కిడ్నాప్ చేసిన ఐదు నెలల బాబు కిడ్నాప్ తో పాటుగా గతంలో నలుగురు చిన్న పిల్లల్ని కిడ్నాప్ చేసినట్టుగా ఒప్పుకున్నారు. ఇట్టి పిల్లలను వీళ్ళు పిల్లలు కలగలేని దంపతులకు అనాధాశ్రమాల నుంచి తీసుకొచ్చి ఇస్తున్నట్టుగా నమ్మబలికి డబ్బులకు అమ్ముకున్నారు.28 డిసెంబర్, 2025 రోజున కిడ్నాప్ చేసిన ఐదు నెలల బాబుని జన్నారం మండలం లింగయ్యపల్లీ గ్రామంలో, ఇదే విదంగా గతంలో ఇద్దరు నిందితులు కిడ్నాప్ చేసిన నలుగురు పిల్లల్లో 2025 ఆగస్టు లో వరంగల్ రైల్వే స్టేషన్ లో ప్లాట్ఫాం పైన తల్లిదండ్రులతో నిద్రిస్తున్న 10 నెలల పాపను మంచిర్యాల జిల్లా నస్పూర్ లో, 2023 అక్టోబర్ నెలలో కాజీపేట రైల్వే స్టేషన్ ప్లాట్ఫారం నందు తల్లిదండ్రులతో నిద్రిస్తున్న మూడు సంవత్సరాల బాబును జన్నారం మండలంలో, 2025 అక్టోబర్ నెలలో మంచిర్యాల రైల్వే స్టేషన్ ముందు తల్లిదండ్రులతో నిదురిస్తున్నప్పుడు 05 నెలల పాపను మంచిర్యాలలో 2025 జూన్ నెలలో రామగుండం రైల్వే స్టేషన్ ముందు తల్లిదండ్రులతో నిద్రిస్తున్న 10 నెలల పాపను జగిత్యాల జిల్లాలో అమ్మినారు. ఇట్టి నేరస్తుల నేర ఒప్పుకోలు ఆధారంగా కాజీపేటలో అపహరణకు గురైన ఐదు నెలల బాబు మల్లన్నతో పాటుగా మిగతా నలుగురు పిల్లల పిల్లలను రెస్క్యూ చేయడం జరిగింది. అదేవిధంగా ఎలాంటి చట్టబద్ధ ఆధారాలు లేకుండా కొనుగోలు చేసిన దంపతులను కూడా అదుపులోకి తీసుకోవడం జరిగింది. చిన్నపిల్లల కిడ్నాప్లకు పాల్పడుతున్న నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన టాస్క్‌ఫోర్స్, కాజీపేట పోలీస్ స్టేషన్ను చెందిన పోలీస్ అధికారులు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించి రివార్డులను అందజేసారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ కవిత, టాస్క్ ఫోర్స్, కాజీపేట ఏసీపీ లు మధుసూదన్, ప్రశాంత్ రెడ్డి, కాజీపేట ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, టాస్క్ ఫోర్స్ అధికారులు సిబ్బంది తో పాటు, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

కౌటిల్యాస్ సెయింట్ ఆమెన్ హైస్కూల్లో వైభవంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

కరీమాబాద్ ప్రాంతంలో గల న్యూ కౌటిల్యాస్ సెయింట్ ఆమెన్ హై స్కూల్లో విద్యార్థినిలకు ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది. పాఠశాల కరస్పాండెంట్ కోడం శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రధానోపాధ్యాయురాలు కోడం సబిత అధ్యక్షతన పాఠశాల ఆవరణలో ప్రారంభమైన ఈ కార్యక్రమం ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నది. ముఖ్య అతిథి శ్రీధర్ మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన ముంగిట్లో ముగ్గులతో అలంకరించి గొబ్బెమ్మలతో అలంకరించడం వలన సంస్కృతి సంప్రదాయాలను మన భావిభారత పిల్లలకు పరిచయం చేసినట్లు అవుతుందన్నారు. సబిత మాట్లాడుతూ , సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే శుభ తరుణమే సంక్రాంతి అన్నారు.సంక్రాంతి ముంగిళ్లలో ఉంచే గొబ్బెమ్మలు, పూజా ద్రవ్యాలు పలు వ్యాధుల నుంచి రక్షణను కలిగిస్తా యన్నారు. ఆయా కాలాలలో వచ్చే వ్యాధుల నుంచి శారీరక రుగ్మతల నుంచి రక్షించుకునే నేపద్యమే సంక్రాంతి పిండి వంటలు అని అన్నారు. పండుగలను భవిష్యత్తు తరాలకు అందిస్తూ మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని పిలుపునిచ్చారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా పాఠశాలలో ముగ్గుల పోటీ నిర్వహించడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. దాదాపుగా 125 మంది విద్యార్థినిలు ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ముగ్గుల పోటీలలో పాల్గొన్నారని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు .

అరవింద పబ్లిక్ స్కూల్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గల అరవింద పబ్లిక్ స్కూల్ లో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ పంచకం నర్సయ్య ముగ్గులు (రంగోలి), కైట్ ఫెస్టివల్ పోటీలను ప్రారంభించారు. పిండి, రంగు పొడులు, పువ్వులతో విద్యార్థులు వారి అద్భుతమైన కళా ప్రదర్శనలతో అందమైన ఆకృతులతో పోటీపడి వేసిన ముగ్గులు చూడముచ్చటగా ఉన్నాయి. గాలిపటాలు, ముగ్గులతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పంచకం నర్సయ్య మాట్లాడుతూ మన భారతీయ సంప్రదాయంలో ముగ్గు చాలా ప్రత్యేకమైన స్థానం కలిగి ఉందని, ఇంటి ఎదుట వేసే ముగ్గు కేవలం అలంకారమేగాక శుభప్రతీకం, సాంస్కృతిక విలువల ప్రతిబింబం కూడా అని అన్నారు. ఈ ముగ్గుల పోటీలు కేవలం కళా ప్రదర్శనలే కాదు; మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవం, ఐక్యత, ఆనందానికి ప్రతీకలు అని అన్నారు. విద్యార్థులలోని సృజనా త్మకత, కళాప్రతిభను వెలుగులోకి తీసు కొనిరాడానికి ఈ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాళ్లు కె అశ్విని, ఎ నర్మద, కె దివ్యశ్రీ, అఫ్రీన్, ఎ సుష్మిత, కె గౌతమి, ఎం రమ్య, జి లీనా శ్రీ, జి బాల ప్రభ, పి స్రవంతి, పి సుప్రియ, కె కస్తూరి, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ పట్టణంలోని పలువురు పేదలు ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యానికి వెచ్చించిన మొత్తానికి గౌరవ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండిఆర్థిక సహాయం కోరుతూ సమర్పించిన దరఖాస్తులను మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య ముఖ్యమంత్రి కార్యాలయం నకు సిఫారసు చేసి పంపించి, అట్టి పేదలకు గౌరవ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించారు. శనివారం బస్వరాజు సారయ్య నివాసంలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు మంజూరైన ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపంలో అందించడం జరిగింది. 23 మంది లబ్ధిదారులకు 18లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా బస్వరాజు సారయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని పేర్కొంటూ, పేదలకు ఆర్థిక సహాయం అందించుటకు వారి అభ్యున్నతికి పాటు పడడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని తెలియజేశారు. సీఎం సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం కోరువారు నేరుగా తనను గాని, తన కార్యాలయంలో ఉండే పీఏ ను గాని సంప్రదించి దరఖాస్తులను అందించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండేటి నరేంద్ర కుమార్, బస్వరాజు శిరీష శ్రీమాన్, పీసీసీ సభ్యులు నల్లగొండ రమేష్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొరివి పరమేష్, యూత్ కాంగ్రెస్ తూర్పు అధ్యక్షులు ఎండి సలీం, కుసుమ వరుణ్,మాజీ కార్పొరేటర్లు తత్తరి లక్ష్మణ్,జన్ను రవి, దామెర సర్వేశం,బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గోరంట్ల రాజు సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజనాల శ్రీహరి, కూర తోట సదానందం ఎల్ శ్రీనివాస్, డి ఎస్ మూర్తి, రాముల బాబు, ఏం బాడీ అమరేందర్, బైరబోయిన చంద్ర మౌళి, బత్తిని లింగయ్య, జన్ను శ్యామ్, తోట బాలరాజు, మార్త ఆంజనేయులు, రామ యాదగిరి, రాచర్ల కుమార్, మనోహర్, వేణు, కొమ్మల సందీప్, బాబు, చిరంజీవి, నటరాజ్, అజ్మత్ హుస్సేన్, క్యాతం వేణు,నరిగే శ్రీను, గుండేటి సతీష్, ఎండి జాహీర్, బొప్పరాతి శివ, సేవాదళ్ రామ్ సింగ్, మోహన్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఊరికెళ్తున్నారా జర ఇల్లు భద్రం

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

సంక్రాంతి పండుగకు స్వగ్రామాలకు తరలి ప్రజలతో పాటు మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు వెళ్లే ప్రజల ఇండ్లల్లో చోరీలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సిసిఎస్ పోలీసులు రూపొందించిన కరపత్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ చోరీలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేస్తూ,సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్లు ఏర్పాటు చేసుకోవడం మంచిదని.మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ కాని డిజిటల్ లాకింగ్ సిస్టమ్ అమర్చుకోవాలని.బీరువా తాళాలు ఇంటిలో బెడ్ క్రిందకాని, బట్టల క్రిందకాని పెట్టకుండా, వెంట తీసుక వెళ్ళాలని.తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా స్థానిక పోలీస్ స్టేషన్లో లేదా మీగ్రామ పోలీస్ అధికారికి సమాచారం ఇవ్వాలని. ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలే లేదా వెంట తీసుకవెళ్ళాలి తప్ప పక్కింటి వారికి లేదా తెలిసిన వారికి ఇచ్చి మోసపోవద్దని.మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పని సరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిది, ఇంటి ముందు గేటుకు తాళం వేయకండి. తాళం వేస్తే ఇంటిలో ఎవరు లేరని దొంగలు గుర్తిస్తారని.నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్/ సెక్యూరిటీ గార్డ్/ సర్వెంట్ గా నియమించు కోవాలని.మీ ఇంట్లో మీ స్వీయ రక్షణకై 15 రోజుల స్టోరేజ్ కలిగి వున్న రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి. ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్/ ప్రత్యేక్షంగా చూసు కొవచ్చు. సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగ పడతాయి. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలి. సోషల్ మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్ ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టకండి. ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చుమని చెప్పాలి. ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్స్ పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నదని.మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 100కు కాల్ చేయాలని.ఇంటి తాళాల్ని తలుపుల దగ్గర, పూలకుండీలలో లేదా మ్యాట్స్ కింద దాచిపెట్టకూడదు.ఇంట్లో పనిచేసే వారి వివరాలను పోలీస్ స్టేషన్లో వెరిఫికేషన్ చేయించుకోవాలని పోలీస్ కమిషనర్ వెల్లడించారు.లిఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, క్రైమ్స్ అదనపు డీసీపీ బాలస్వామి, ఏసీపీలు సదయ్య, మధుసూదన్, ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

పరకాల మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేద్దాం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలే అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తాయి.పరకాల కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల సన్నాహక కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరకాల పట్టణానికి మౌలిక వసతులు కల్పించి అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే నా లక్ష్యం శనివారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల సన్నాహక కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి నిర్వహించారు. అంతకుముందు కార్యకర్తలకు మున్సిపల్ ఎన్నికలపై దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న పరకాల మున్సిపల్ ఎన్నికల్లో 22 వార్డులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ గెలుపు కార్యకర్తలదేనని, ప్రతి ఒక్కరూ పాత కొత్త అని తేడా లేకుండా సమన్వయంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలన్నారు.పార్టీ కార్యకర్తలే కాంగ్రెస్ బలమని, క్రమశిక్షణతో ముందుకు సాగాలని, పార్టీకి వ్యతిరేక కార్యక్రమాలు పాల్పడితే సస్పెండ్ చేస్తామని అన్నారు. ఇప్పటికే టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో పట్టణాన్ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతున్నామని, గత ప్రభుత్వ పాలకులు అభివృద్ధి ముసుగులో దోచుకున్నారని అన్నారు.



మృధుల కిడ్స్ స్కూల్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

జనగామ పట్టణంలోని మృధుల కిడ్స్ స్కూల్ లో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల డైరెక్టర్ సునీత ముగ్గులు (రంగోలి), కైట్స్ ఫెస్టివల్ పోటీలను ప్రారంభించారు. పిండి, రంగు పొడులు, పువ్వులతో విద్యార్థులు వారి అద్భుతమైన కళా ప్రదర్శనలతో అందమైన ఆకృతులతో పోటీపడి వేసిన ముగ్గులు చూడముచ్చటగా ఉన్నాయి. గాలిపటాలు, ముగ్గులతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా డైరెక్టర్ సునీత మాట్లాడుతూ మన భారతీయ సంప్రదాయంలో ముగ్గు చాలా ప్రత్యేకమైన స్థానం కలిగి ఉందని, ఇంటి ఎదుట వేసే ముగ్గు కేవలం అలంకారమేగాక శుభప్రతీకం, సాంస్కృతిక విలువల ప్రతిబింబం కూడా అని అన్నారు. ఈ ముగ్గుల పోటీలు కేవలం కళా ప్రదర్శనలే కాదు; మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవం, ఐక్యత, ఆనందానికి ప్రతీకలు అని అన్నారు. విద్యార్థులలోని సృజనాత్మకత, కళాప్రతిభను వెలుగులోకి తీసుకొనిరాడానికి ఈ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో 32 వ డివిజన్ బీరన్నకుంటలో స్థానిక సమస్యలపై సర్వే

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

కరీమాబాద్ 32వ డివిజన్ బీరన్నకుంటలో స్థానిక సమస్యలపై ఇంటింటా సర్వే నిర్వహించబడినది పలు సమస్యలను స్థానిక ప్రజలు మా దృష్టికి తీసుకురావడం జరిగింది కమ్యూనిటీ హాల్ నిర్మించ తలపెట్టడం జరిగినది ఈ నిర్మాణంలో పిల్లర్స్ వరకు నిర్మించినారు దాదాపు సంవత్సరం కావస్తున్న ఇంతవరకు పనులు చేపట్టడం లేదు త్వరగా స్లాబు వేసి కమ్యూనిటీ హాల్ ను పూర్తిచేయాలని డ్రైనేజ్ సమస్య గత పది సంవత్సరంలో నిర్మించిన డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉన్నది దానిని ఇప్పటి జనాభాకు అనుగుణంగా నిర్మించాలని కోయవాడ నుండి కలింగబార్ వరకు 33. ఫీట్ల రోడ్డు చేయాలని కోరడం జరిగినది ఇందిరమ్మ ఇండ్లు కొత్తవారికి మంజూరు చేయాలని కోరడం జరిగినది. నీటి సమస్య తీవ్రంగా ఉందని గతంలో వేసిన పైపులైన్ వల్ల జనాభా కు అనుగుణంగా సరిపోవడం లేదని తెలియజేయడం జరిగినది. బీరన్నకుంటలో 100 గజాల ఖాళీ స్థలంలో గ్రంథాలయం. కుట్టు మిషన్ ఏర్పాటుకై బిల్డింగ్ నిర్మించాలని కోరడం జరిగినది కాలనీలో పలుచోట్ల వీధిలైట్లు రావడం లేదని తెలపడం జరిగినది ఈ కార్యక్రమంలో సిపిఎం వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు,సింగారపు బాబు, రామన్నపేట్. కరీమాబాద్ ఏరియా కార్యదర్శి వర్గ సభ్యులు గున్నాల ప్రభాకర్. అప్పాజీ వాణి. మూడేళ్ల ఉపేందర్. ఎనగందుల భాగ్యమ్మ. ఎండి మాశుబి. మేకల అరుణ. ఎండి మొరంబి. బుధరపు అనసూయ. కందగట్ల రోజా. మహేష్ . ఎండి జహనా. ఎస్.కె.జుబేదా. మాచర్ల సక్కుబాయి. ఎండి షాజీరా. భోగం కౌసల్య. జలగం సుగుణ వేముల అరుణ. పద్మ. సంతోష్. రాజమౌళి. తదితరులు పాల్గొన్నారు.

పిల్లలు పనిలో కాదు బడిలో ఉండాలి

- ఎన్. శ్రీనివాస్

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

పిల్లలు పనిలో కాదు బడిలో ఉండాలి అని ఎస్సై ఎన్. శ్రీనివాస్ అన్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో శనివారం ఆపరేషన్ స్మైల్ బృందం తనిఖీలు నిర్వహించింది. ఈ సందర్భంగా ఎస్సై ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ బడికి వెళ్లే పిల్లలు బయట కనిపిస్తే ఆపరేషన్ స్మైల్ బృందానికి సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మందమర్రి బస్ స్టేషన్, షాపింగ్ కాంప్లెక్స్, రైల్వే స్టేషన్ తోపాటుగా వివిధ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. బిక్షాటన చేస్తున్న అనాధ పిల్లలు, అనుమానస్పదంగా తిరుగుతున్న పిల్లలు కనిపిస్తే సమాచారం ఇవ్వాలని అన్నారు. పిల్లలను గుర్తించటం కోసం తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. బాల కార్మికులు గుర్తిస్తే సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ తనిఖీల్లో ఏ.ఎస్.ఐ తాజుద్దీన్, ఏ.ఎస్.ఐ రవి, హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య, స్వప్న, సౌజన్య పాల్గొన్నారు.

చర్లపల్లి (ఆర్) గ్రామ సర్పంచి , ఎట్టెపు కనకయ్యకు ఘనంగా సన్మానం

- కరీంనగర్ బార్ అసోసియేషన్. ఆధ్వర్యంలో

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం చర్లపల్లి(ఆర్) గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన అడ్వకేట్ ఎట్టెపు కనకయ్య ను కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శి కందుల అరుణ్ కుమార్ సీనియర్,జూనియర్ న్యాయవాదుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. న్యాయవాద వృత్తిలో రాణించి , న్యాయవాదుల కుటుంబం నుంచి కనకయ్య గ్రామ సర్పంచ్ గా ఎన్నిక కావడం చాలా సంతోషకరం గా ఉందని, భవిష్యత్తులో మరింత ఉన్నత మైన పదవులు చేపట్టాలని బార్ అసోసియేషన్ బాధ్యులు ఆకాంక్షించారు . గ్రామస్తులు కనకయ్యకు ఇచ్చిన సర్పంచ్ అవకాశాన్ని నిలబెట్టుకోని , ప్రజా సేవలో న్యాయవాదుల అవసరం ఉంటే తమ సహాయ సహకారాలు ఎల్లవేళల ఉంటాయని పలువురు న్యాయవాదులు కనకయ్యకు చెప్పారు.. ఈ సందర్భంగా సర్పంచ్ , అడ్వకేట్ కనకయ్య మాట్లాడుతూ బార్ అసోసియేషన్ బాధ్యులు నాగరాజు , అరుణ్ కుమార్ , న్యాయవాదులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

తెలంగాణ రైతు సంఘం కామారెడ్డి జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు

- అధ్యక్షులుగా దొడ్లి మోహన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

తెలంగాణ రైతు సంఘం కామారెడ్డి జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షులుగా ఎన్నికైన దొడ్లి మోహన్ తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా పి దశరథ్, ఉపాధ్యక్షులుగా మోతి రామ్ నాయక్, సురేష్ గౌండ, నర్సింలు, సహకార దర్శులుగా ఉప్పల సాయిలు, మధు, బన్సీలాల్ తోపాటు 12 మంది సభ్యులుగాను ఎన్నుకోవడం జరిగిందన్నారు. రైతుల పక్షాన పోరాటాలు చేసి రైతులకు న్యాయం జరిగేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కమిటీ రాబోయే మూడు సంవత్సరాల వరకు కొనసాగుతుందని ఉపాధ్యక్షులు మోతి రామ్ నాయక్ తెలిపారు..

మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

- ఉమ్మడి జిల్లా నేతలకు కేటీఆర్ దిశానిర్దేశం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

రాబోయే మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, అందుకోసం క్యాడర్‌ను సంసిద్ధం చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ నేతలకు ఆయన దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్‌లోని కేటీఆర్ నివాసంలో శనివారం మాజీ మంత్రి హరీష్ రావు, ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలతో మున్సిపల్, కార్పోరేషన్ ఎన్నికలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. గడిచిన సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుదారులు గట్టి పోటీ ఇచ్చారని, అనేక చోట్ల గెలుపొందారన్నారు. ఇదే స్ఫూర్తితో మున్సిపల్ ఎన్నికల్లో ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు. సమావేశంలో పార్టీ కామారెడ్డి, నిజామాబాద్ అధ్యక్షులు ముజీబొద్దీన్, జీవన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు కేఆర్ సురేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గంప గోవర్ధన్, బాజిరెడ్డి గోవర్ధన్, హన్మంత్ షిండే, బిగాల గణేష్ గుప్తా షకీల్, జాజాల సురేందర్, మాజీ ఎమ్మెల్సీ గంగాధర్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

సిద్ది శ్రీధర్‌కు కృతజ్ఞతలు తెలిపిన ప్రచార కమిటీ సారథి కొండ శైలేందర్ గుప్తా

నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి:

ఎల్లారెడ్డి వైశ్య సంఘం ప్రచార కమిటీ సారథిగా బాధ్యతలు చేపట్టిన కొండ శైలేందర్ గుప్తా, తన నియామకానికి సహకరించిన సంఘం నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి ఈ కీలక బాధ్యతను అప్పగించినందుకు వైశ్య సంఘం అధ్యక్షుడు సిద్ది శ్రీధర్, ప్రధాన కార్యదర్శి ఒరవిట్టల గుప్తా, ప్రోగ్రాం చైర్మన్ త్యర్ల ప్రసాద్, వైశ్య సంఘం ఉపాధ్యక్షుడు ముస్తాల పార్థసారథి, మరియు ముప్పిడి భైరవమూర్తిలకు ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్య అంశాలు: సంఘం బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని వెల్లడి. లి నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయనని స్పష్టీకరణ. లి సంఘం చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యమని వెల్లడి. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం ప్రతినిధులు మరియు ప్రముఖులు పాల్గొని శైలేందర్ గుప్తాకు అభినందనలు తెలిపారు.

కాకతీయ స్మార్ట్ కిడ్స్ స్కూల్ ఘనంగా సంక్రాంతి సంబరాలు

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త

కట్టరాంపూర్‌లోని కాకతీయ స్మార్ట్ కిడ్స్ స్కూల్ లో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులలో భారతీయ సంప్రదాయాలపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులతో రంగోలి పోటీలు నిర్వహించగా, ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. పాఠశాల ప్రాంగణం అందమైన రంగోలి నమూనాలతో కళకళలాడింది. అలాగే కిండర్ గార్టెన్ కె జి విద్యార్థులకు ప్రత్యేకంగా భోగి పండ్లు పోయడం, భోగి మంటలు వెలిగించడం, పాలు పొంగించడం, పొంగలి తయారీ వంటి సంప్రదాయ కార్యక్రమాలను ప్రదర్శన రూపంలో నిర్వహించారు. చిన్నారులు ఎంతో ఆనందంతో కార్యక్రమాల్లో పాల్గొని సంక్రాంతి పండుగ యొక్క ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు సంక్రాంతి పండుగ రైతులకు ఎంత ముఖ్యమైనదో, పంటల పండుగగా దీని విశిష్టత ఏమిటో వివరించారు. రైతుల కష్టం, వ్యవసాయ ప్రాధాన్యత గురించి కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ మాట్లాడుతూ, ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో సంప్రదాయాల పట్ల గౌరవం, సంస్కృతి పై అవగాహనను పెంపొందిస్తాయని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ, వారి ప్రతిభను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గున్నాల అర్చన, వైస్ ప్రిన్సిపాల్ సందీప్, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు చురుకుగా పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

విద్యుత్ లైన్లకు దూరంగా.. సురక్షితంగా సంక్రాంతి జరుపుకోవాలి

- టిజీ ఎన్పీడీసీఎల్ ఎస్ఈ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

విద్యుత్ లైన్లకు దూరంగా.. సురక్షితంగా సంక్రాంతి జరుపుకోండి అని టిజీ ఎన్పీడీసీఎల్ ఎస్ఈ విజ్ఞప్తి చేశారు. కామారెడ్డి సర్కిల్, సూపెరింటెండింగ్ ఇంజనీర్ ఆర్.రవీందర్ సూచనలు. సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలు ఎగురవేయడం ఒక సంప్రదాయమని, అయితే ఈ వేడుకల్లో విద్యుత్ పరికరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూపెరింటెండింగ్ ఇంజనీర్ తెలిపారు. విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల సమీపంలో పతంగులు ఎగురవేయడం వల్ల ప్రాణాపాయంతో పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. సంక్రాంతి సెలవులు 10 నుంచి 16 వరకు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో వినియోగదారులు మరియు చిన్నారులు పాటించాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు: 1) గాలిపటాలను కేవలం ఖాళీ ప్రదేశాల్లో, మైదానాల్లో మాత్రమే ఎగురవేయండి. విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్ల వద్ద పతంగులు ఎగురవేయడం అత్యంత ప్రమాదకరం. 2) పక్షులకు మరియు మనుషులకు హాని చేసే, విద్యుత్ వాహకత కలిగిన 'చైనా మాంజా'ను అస్సలు వాడకండి. ఇది తెగకపోవడమే కాకుండా లైన్లు బ్రేక్ డౌన్ అవ్వడానికి కారణమవుతుంది. 3) గాలిపటం విద్యుత్ తీగలకు చిక్కుకుంటే, దానిని కర్రలతో లేదా ఇనుప పైపులతో తొలగించే ప్రయత్నం అస్సలు చేయవద్దు. దానిని లాగడం వల్ల తీగలు ఒకదానికొకటి తగిలి షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం ఉంది. 4) ప్రహరీ గోడలు లేని మేడలపై లేదా బాల్కనీల నుండి పతంగులు ఎగురవేయడం వల్ల కింద పడే ప్రమాదం ఉంది. కావున మేడలపై ఎట్టి పరిస్థితుల్లో ఎగరవేయకుడని అన్నారు . డాబాల కు సమాంతరంగా విద్యుత్ లైన్ లు ఉండే అవకాశం ఉంటుంది కనుక డాబాల పైకి వెళ్లి ఎట్టి పరిస్థితుల్లో ఎగరవేయకుడని ప్రమాదకరం అన్నారు . 5) పిల్లలు పతంగులు ఎగురవేసేటప్పుడు పెద్దలు పర్యవేక్షించాలి. తెగిపడిన విద్యుత్ వైర్లను తాకకుండా పిల్లలను నియంత్రించాలి. 6) ఒకవేళ విద్యుత్ వైర్లపై పతంగులు/మాంజాలు చిక్కుకున్నా లేదా విద్యుత్ వైర్లు తెగి కింద పడినా, వాటిని తాక కుండా వెంటనే ఈ క్రింది టోల్ ఫ్రీ నంబర్ సంప్రదించండి: 1912 లేదా మీ సమీప విద్యుత్ కార్యాలయానికి సమాచారం అందించండి. వినియోగదారుల శ్రేయస్సు కోసమే విద్యుత్ శాఖ నిరంతరం పనిచేస్తోంది. విద్యుత్ నిబంధనలు పాటించి పండుగను ఆనందంగా జరుపుకోండని ఈ సందర్భంగా వివరించారు.

TGNPDCL
OPERATION CIRCLE - KAMAREDDY

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల బరిలో జనసేన

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

రాష్ట్రంలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలో పోటీకి తాము సిద్ధమని జనసేన ప్రకటించింది. ఈ మేరకు ఈ పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్ ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలో ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం సిద్ధం అవుతోంది. జనవరి 28 నుంచి 31 వరకు మేడారం మహా జాతర ఉంది. ఈ వేడుక అనంతరం ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఈ ఎన్నికల్లో పోటీకి ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నాయి. ఎంఐఎం సైతం పలు చోట్ల పోటీకి దిగనుంది. ఈ క్రమంలో పవన్ కల్యాణ్ పార్టీ జనసేన సైతం తాము బరిలో ఉంటామని ప్రకటించడం గమనార్హం. సినీ నటుడు పవన్ కల్యాణ్ జనసేన పార్టీని స్థాపించారు. అయితే ఆయన ఏపీ కేంద్రంగానే రాజకీయాలు చేశారు. తెలంగాణలో సైతం పార్టీ ఉన్నా.. ఇప్పటి వరకు ఏ ఎన్నికల్లో నేరుగా పోటీ చేయలేదు. అయితే తాజాగా పురపోరులో పోటీ చేస్తామని పార్టీ తెలిపింది. తెలంగాణలో పార్టీని బలోపేతం చేయడం కోసం ఎన్నికల బరిలో దిగాలని నిర్ణయించినట్లు పేర్కొంది. ఎన్నికలకు తక్కువ సమయం ఉన్నప్పటికి వీలైనన్ని స్థానాల్లో అభ్యర్థులు బరిలో దింపుతామని ప్రకటించింది. ప్రచారానికి సిద్ధం కావాలని కార్యకర్తలకు పార్టీ సూచించింది. జనసేన ప్రస్తుతం ఏపీలో టీడీపీ, బీజేపీతో కలిసి అధికారం పంచుకుంటుంది. ఈ క్రమంలో తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తుందా.. లేక బీజేపీతో జత కడుతుందా అనే విషయాలు తెలియాల్సి ఉంది. రాష్ట్రంలో పవన్ కల్యాణ్‌కు క్రేజ్ ఉంది. ఇటీవల ఆయన కొండగట్టులో పర్యటించారు. టీటీడీ నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ క్రమంలో ఎన్నికల్లో బీజేపీతో కలిసి పోటీ చేస్తే మెరుగైన ఫలితాలు ఉంటాయని పలువురు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అయితే పూర్తిస్థాయి కార్యాచరణను త్వరలో ప్రకటిస్తామని జనసేన తెలిపింది.

వేములవాడలో బీజేపీ మీడియా సమావేశం

- కాంగ్రెస్ వైఫల్యాలపై ధ్వజం

- మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలి
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ బీజేపీ శాఖ ఆధ్వ ర్యంలో స్థానిక పద్మశాలి సంఘంలో పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ అధ్యక్షతన మీడి యా సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా జిల్లా అధ్యక్షులు గోపి మాట్లాడుతూ దివ్యక్షేత్రమైన రాజన్న గుడి దర్శనాలు నిలిపివేసి రెండు నెలలు గడుస్తున్నా ఎలాంటి అభివృద్ధి లేదని కేవలం కూల్చి వేతల తో ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు. శివరాత్రి లోపు భక్తులకు రాజన్న దర్శనం కల్పించాలని డిమాండ్ చేస్తూ, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టి వేములవాడ మున్సిపాలిటీపై కాషాయ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. జిల్లా ఇన్చార్జ్ గంగాడి మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా మాటలు తప్ప పనులు లేవని, ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ ఆకాశగంగ పైపులైను వంటి పనులు బీజేపీ హయాంలోనే జరిగాయని, అభివృద్ధి కేవలం బీజేపీతోనే సాధ్యమని గుర్తు చేశారు. అంతకుముందు సోమనాథ్ ఆలయ పునరుద్ధరణ స్ఫూర్తితో భీమేశ్వరాలయంలో పూజలు, ఓంకార జపం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్చార్జి చెన్నమనేని వికాస్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంటి మహేష్, మాజీ కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు, గడ్డమీద శీను తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి వైశ్య సంఘం అధ్యక్షుడిగా సిద్ది శ్రీధర్ ప్రమాణ స్వీకారం

విశిష్ట అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి

ఎల్లారెడ్డి పట్టణంలో వైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో జరిగింది. “నభూతో నాభవిష్యత్తు“ అన్న చందంగా, వైశ్య సోదరుల ఐక్యత చాటుతూ ఈ వేడుకలు మిన్నంటాయి. రెండు కిలోమీటర్ల పొడవునా అధ్యక్షుడు మరియు ఎమ్మెల్యే గారితో ఉన్న ఫ్లెక్సీలు ఎల్లారెడ్డిలో పండుగ సంక్రాంతి పండుగ నాలుగు రోజులు ముందే వచ్చినట్టు పండుగ వాతావరణం నెలకొన్నది. బాధ్యతల స్వీకరణ: మండల వైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా సిద్ది శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా ఓరా విఠల్ గుప్తా, మరియు కోశాధికారిగా గోరంటి సాయినాథ్ గుప్తా అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్య అతిథుల సమక్షంలో..ఈ కార్యక్రమానికి ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు విశిష్ట అతిథిగా హాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు ముఖ్యఅతిథిగా వైశ్య ప్రముఖులు: లి ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు లి జిల్లా అధ్యక్షులు కంచర్ల బాలకృష్ణ గుప్తా లి కామారెడ్డి పట్టణ వైశ్య సంఘం అధ్యక్షుడు మొగిలిపల్లి భూమేష్ గుప్తా లి ప్రముఖ వ్యాపారవేత్త, మాజీ రైస్ మిల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గౌరీ శంకర్ గుప్తా లి ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ప్రక్షాళన కమిటీ ఉపాధ్యక్షులు యాద నాగేశ్వరరావు లి ప్రముఖ నాయకులు కొక్కొండ రవీందర్ గుప్తా తదితరులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఆశీర్వదించారు. ఆపదలో అండగా ఉంటా: సిద్ది శ్రీధర్‌బాధ్యతలు స్వీకరించిన అనంతరం అధ్యక్షుడు సిద్ది శ్రీధర్ భావోద్వేగంగా మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. “వైశ్య సోదరులకు ఏ ఆపద వచ్చినా, ఏ కష్టం వచ్చినా తలుచుకుంటే చాలు.. నేను ముందుండి ఆ సమస్యను పరిష్కరిస్తాను. సంఘం బలోపేతానికి, ప్రతి సభ్యుని సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తాను“ అని భరోసా ఇచ్చారు. ఈ వేడుకలో మండలంలోని వైశ్య ప్రముఖులు, యువత భారీ సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గానికి ఘనంగా సన్మానం చేశారు.

‘ఇండియాబుల్స్ దాని ఫైనాన్స్“ పేరుతో తక్కువ వడ్డీరేట్లకు లోన్స్ అంటూ మోసాలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

అంతరాష్ట్ర సైబర్ ప్రధాన నిందుతుడు అరెస్ట్,రిమాండ్ కి తరలింపు.. దేశవ్యాప్తంగా చీజన్రా పోట్రల్ నందు 30 ఫిర్యాదులు.గతంలో ముగ్గురు నిందుతులను రిమాండ్ కి.తరలించడం జరిగింది. వేములవాడ రూరల్ సర్కిల్ కార్యాలయంలో వివరాలు వెల్లడించిన వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి ఐపీఎస్.బీహార్ రాష్ట్రం, బహుదూర్పుర్ గ్రామానికి చెందిన లక్కీ కుమార్ అనే వ్యక్తి గతంలో హైదరాబాద్‌లో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వహిస్తూ జీవించగా,వ్యాపారం సరిగా సాగకపోవడంతో బీహార్‌కు తిరిగి వెళ్లాడు. అనంతరం ఆన్‌లైన్ లోన్ల పేరుతో ప్రజలను మోసం చేయాలని పథకం రూపొందించాడు. అందులో భాగంగా నిందితుడు తన సహచరులైన అనిల్ నాయక్, బోడ రజిత మరియు భరత్ రాజ్లతో కలిసి ఫేస్‌బుక్‌లో ‘ఇండియాబుల్స్ దాని ఫైనాన్స్‘ అనే పేరుతో నకిలీ పేజీని సృష్టించి,తక్కువ వడ్డీ రేట్లతో లోన్లు ఇస్తామని ప్రచారం చేసాడు.ఆ పేజీని సందర్శించిన వారి ఫోన్ నంబర్లను సేకరించి, వారికి ఫోన్ చేసి లోన్ వివరాలు చెబుతూ నమ్మకం కలిగించేవారు.ఈ క్రమంలో బాధితుల నుంచి ఆధార్ కార్డు, పాన్ కార్డు తదితర గుర్తింపు పత్రాలు సేకరించి,లోన్ ప్రాసెసింగ్ ఫీజు, ఇతర ఛార్జీల పేరుతో డబ్బులు వసూలు చేసి, అనంతరం లోన్ మంజూరు చేయకుండా మోసం చేసినట్లు గుర్తించారు. బాధితుల నుంచి వసూలు చేసిన డబ్బులను వివిధ స్కానర్ కోడ్‌లు, మినీ ఏటీఎం కేంద్రాల ద్వారా తీసుకొని నగదుగా మార్చుకునే వారు.అందులో భాగంగా పాజుల్ నగర్ గ్రామానికి చెందిన పొగుల మల్లేశం అనే వ్యక్తికి కాల్ చేసి సమాజిక మాధ్యమాల్లో ఇండియాబుల్స్ దాని ఫైనాన్స్ తక్కువ వడ్డీ రేట్లను లోన్లు ఇటున్నట్టు చూసి అట్టి లింక్ ఓపన్ చేయగా నా మొబైల్ ఫోన్ కి కాల్ చేసి మీకు 5 లక్షల లోన్ వస్తుంది అని తెలుపగ అందుకు కాను వాళ్ళు చెప్పిన విధంగా ప్రాసెసింగ్ ఫీజు అని విడుతల వారిగా 1,18,400/- పంపడం జరిగిoది.అనంతరం కూడా లోన్ కి సంబంధించి ఎలాంటి సమాచారం ఈవ్వకపోవడంతో మోసపోయిన గ్రహించి జిల్లా సైబర్ క్రైమ్ లో పిర్యాదు చేయగా వేములవాడ రూరల్ స్టేషన్ లో కేసు నమోదు చేసి గతంలో లక్కీ కుమార్ కి సహకరించిన ముగ్గురు వ్యక్తులను అనిల్ నాయక్, బోడ రజిత మరియు భరత్ రాజ్ లను అరెస్ట్ చేసి రిమాండ్ చేయడం జరిగిందని, ప్రధాన నిందుతుడు లక్కీ కుమార్ ని వేములవాడ రూరల్ సి.ఐ ఆధ్వర్యంలో సైబర్ ఆర్.ఎస్.ఐ జునైద్, రూరల్ ఎస్.ఐ వెంకట్రాజం కానిస్టేబుల్ కిట్టు, చందు లతో టీమ్ ఏర్పాటు చేసి సాంకేతికత ఆధారంగా హర్యానాలో అదుపులోకి తీసుకొని ఈరోజు రిమాండ్ కి తరలించడం జరిగింది. నిందుతునిపై .దేశవ్యాప్తంగా ఎన్సిఆర్పి పోట్రల్ నందు 30 ఫిర్యాదుల వరకు ఉన్నవని వేములవాడ ఏఎస్పీ తెలిపారు.ప్రజలు ఆన్‌లైన్ లోన్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కాల్స్, లింక్స్, ఫేస్ బుక్ పేజీలను నమ్మి వ్యక్తిగత వివరాలు లేదా డబ్బులు పంపవద్దని పోలీసులు హెచ్చరించారు. ఆన్‌లైన్ మోసాలకు గురైన వారు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను లేదా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930ను సంప్రదించాలని సూచించారు.

VEMULAWADA RURAL CIRCLE
M.SRINIVAS
CI OF POLICE

అట్టహాసంగా 3వ పటేల్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ రెండవ రోజు ప్రారంభం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

మూడు రోజులుజరగనున్న మ్యాచ్ లు రాష్ట్ర వ్యాప్త పటేల్ క్రికెట్ 3వ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్. మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం రాష్ట అధ్యక్షులు .పటేల్ యూత్ ఫోర్స్ ఫౌండర్ కొత్త లక్ష్మణ్ పటేల్ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో హట్టహాసంగా రెండవ రోజు కొన్నసాగుచుండెను.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ మున్నూరు కాపు పటేల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య పటేల్. హాజరయ్యి క్రికెట్ మ్యాచ్ లు ప్రారంభించారు.ఈ సందర్భంగా కొత్త లక్ష్మణ్ పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరు కాపు సామాజిక వర్గాన్ని ఒక్క తాటిపైకి చేర్చుట కోసం ప్రతి సంవత్సరం క్రికెట్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నాం అని తెలిపారు. దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 50 టీంలు నమోదు చేసుకున్నారని తెలిపారు కావున యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గెలుపొందిన విజేతలకు మూడవ రోజున బహుమతి ప్రదానం అందిస్తున్నట్లు తెలిపారు మున్నూరు కాపు పటేల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపు సోదరులను ఒక్కతాటిపైకి తేవడానికి వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని, పటేల్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ లు నిర్వహించడం వల్ల యువతలో చైతన్యం వస్తుందని తెలిపారు. గెలుపొందిన జట్లకు ప్రథమ,ద్వితీయ బహుమతులను పలువురు ముఖ్య అతిథులు అందజేయనున్నారన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక ప్రెసిడెంట్ పొలాస నరేందర్, పొన్నెట్టి శంకర్ జిల్లా మున్నూరు కాపు ప్రధాన కార్యదర్శి, డాక్టర్ బండారి రాజ్ కుమార్ మెడికల్ అసోసియేషన్ నాయకులు, ఇప్పాపూల అజయ్ మాజీ కౌన్సిలర్ , కొండ కనకయ్య మారం కుమార్ మాజీ కౌన్సిలర్ మున్నూరు కాపు సత్రం డైరెక్టర్ కూరగాయల్ మల్లేశం, తడగొండ మాజీ సర్పంచ్ చందం రమేష్, సంపత్ కుమార్,మడ్లపెల్లి శ్రీనివాస్, మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్, రాచమల్ల సుగునాకర్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు వంగల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

డిసిసి అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి నేతృత్వంలో సమావేశం

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి:

మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం (మన్ రేగ) స్థానంలో తీసుకువచ్చిన నూతన వీబీ జీ రామ్ జీ చట్టం గ్రామీణ ప్రజల జీవితాల పై తీవ్ర ప్రభావం చూపుతుందని డిసిసి అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి అన్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం రఘునాథ్ రెడ్డి నేతృత్వంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కేంద్ర ప్రభుత్వం పై మండిపడ్డారు. ఈ సందర్భంగా రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు తొలగించి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వికసిత్ భారత్ వీబీజీ రామ్ జీ చట్టం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం గ్రామీణ ప్రజల ఉపాధి హక్కును హత్య చేస్తుందని గ్రామ పంచాయతీల అధికారాలను నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. కొత్త చట్టం వల్ల పని హక్కు, వేతన భద్రత లేకుండా పోతుందని గ్రామీణ ప్రజల జీవన ఉపాధి పై తీవ్ర ప్రభావం పడుతోందన్నారు. ఈ విధాన మార్పులను కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రజలకు ఉపాధి హక్కు, గ్రామ పంచాయతీలకు పాలనా హక్కులు తిరిగి కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు నోముల ఉపేందర్ గౌడ్, సోత్కు సుదర్శన్, పుల్లూరి లక్ష్మణ్, బత్తుల రమేష్, మంద తిరుమల్ రెడ్డి, గుడ్ల రమేష్, పైడిమల్ల నర్సింగ్, ఇసాక్ ఫేమస్ చోటు, నిరటి వెంకటేశ్, పాషా, అర్జున్, శుకుర్, సోత్కు ఉదయ్, సట్ల సంతోష్, ఆకరపు రమేష్, మూదరపు శేఖర్, రాయబారపు కిరణ్, జవీద్ ఖాన్, మాయ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి మండల వైశ్య సంఘం ప్రచార కమిటీ ఇన్చార్జిగా కొండ శైలేందర్ గుప్తా బాధ్యతల స్వీకరణ

నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి

ఎల్లారెడ్డి మండల వైశ్య సంఘం అధ్యక్షులు సిద్ది శ్రీధర్ ఆధ్వర్యంలో కొండ శైలేందర్ గుప్తా ప్రచార కమిటీ ఇన్చార్జిగా ప్రమాణ స్వీకారం చేశారు.కీలక పదవుల్లో సేవా ప్రస్థానం:గత పదేళ్లుగా వైశ్య సంఘంలో చురుకైన పాత్ర పోషిస్తున్న శైలేందర్ గుప్తాకు సామాజిక సేవలో అపార అనుభవం ఉంది. ఆయన గతంలో: లి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం వైస్ ప్రెసిడెంట్‌గా మూడుసార్లు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. లి కామారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ పి.ఆర్.ఓ (గ్రా=వా) గా పదవిలో కొనసాగు తున్నాడు. అందరికీ ఆదర్శంగా:ప్రస్తుతం ఆయన అటు రాష్ట్ర, ఇటు జిల్లా బాడీలతో పాటు, ఇప్పుడు మండల స్థాయిలోనూ కీలక బాధ్యతలు చేపట్టారు. ఒకే సమయంలో మూడు స్థాయిలలో (రాష్ట్ర, జిల్లా, మండల) సంఘం కోసం పనిచేస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన వైశ్య సంఘం నాయకులకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

రూ.10 కోట్లతో కాలభైరవ ఆలయ అభివృద్ధి చేపడతా

- ప్రతి భక్తుడు అలయ అభివృద్ధికి తన వంతు ఆర్థిక సహాయం అందించాలి- నూతన పాలకవర్గశీ సభ్యులు ఆలయ అభివృద్ధికి నిస్వార్థంతో పనిచేయాలి

- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

దక్షిణ కాశీగా పేరుగాంచిన కాలభైరవ స్వామి అభివృద్ధికి 10 కోట్ల నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేపడుతానని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. శనివారం కాలభైరవ స్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడారు. ఎంతో ప్రాచీన, మహి మాణిత్వం గల చరిత్ర కలిగిన కాలభైరవ స్వామి ఆలయ అభివృద్ధికి ప్రతిభక్తులు తమకు తోచిన విధంగా ఆర్థిక సహాయం అందించి ఆలయ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. నూతన పాలకవర్గ సభ్యులు ఆలయ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. పదవులు అనేవి శాశ్వతం కాదని అవకాశం వచ్చినప్పుడు వాటిని సద్వినియోగం చేసుకొని మంచి పేరు ప్రఖ్యా తులు తెచ్చుకోవాలన్నారు. ఆలయ అభివృద్ధికి ఇప్పటికే దేవాదాయ శాఖ మంత్రి దృష్టికి, ముఖ్యమంత్రి దృష్టికి, డిప్యూటీ సీఎం, ఆరోగ్య శాఖ మంత్రి, లా దృష్టికి తీసుకెళ్ళాను నిధుల మంజూరు కి కృషి చేస్తున్నట్లు తెలిపారు. తాను ఇక్కడే పెరిగిన పరిసరాలు ఉన్నాయని తన చిన్ననాటి జ్ఞాపకాలను ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు వివరించారు. ఎంతోమంది భక్తులు కాలభైరవుని పూజిస్తారని ఎంతో మహిమలు కలిగిన కాలభైరవుని పూజిస్తే అడ్డంకులు తొలగడమే కాకుండా ఎంతో అభివృద్ధి చెందుతామన్నారు. తమ కుటుంబం కూడా కాలభైరవుడు నీ భక్తుల మేనని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఏకైక కాలభైరవ స్వామి ఆలయం ఉందని అభివృద్ధి చేసి యాత్రికులకు సౌకర్యాలు కల్పిస్తే మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఆలయ కమిటీ చైర్మన్గా చింతల శంకర్, ఆలయ కమిటీ సభ్యులను ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లు , మాజీ సింగిల్ విండో చైర్మన్లు, ఎల్లారెడ్డి, సదాశివనగర్, రామారెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు గిరెడ్డి మహేందర్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, పద్మశాలి సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

కళాకారుల పోరుదీక్ష పోస్టర్ల ఆవిష్కరణ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కళాకారుల పోరుదీక్ష పోస్టర్‌ను కామారెడ్డి కళాకారులు ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్‌లో ఈనెల 20వ తేదీన దీక్ష జరుగనుందన్నారు.ఉద్యమ కళాకారుల ఉద్యోగ సాధన కోసం ఈ పోరుదీక్ష చేపడుతున్నట్లు కళాకారుల సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ దీక్షకు జిల్లాలోని కళాకారులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షుడు సాయిలు, ఉపాధ్యక్షుడు దేవరాజ్, గౌరవ అధ్యక్షుడు రెడ్డి రాజయ్య, కోశాధికారి రాజలింగం యాదవ్, శంకర్ గౌడ్, వడ్ల వెంకన్న, సలహాదారుడు కిషన్, శ్రీనివాస్, ఎల్లయ్య, శ్రీనివాస్, శ్యాం, స్వామి, స్వప్న, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు సంఘీభావం తెలిపిన కళాకారులు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రథసారథి తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ రావు గారి అనుమతితో ఒక్కరోజు రిలే నిరాహార దీక్ష నల్గొండ జిల్లా ఉద్యమకారుల ఫోరం నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ముందు జరుగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరం వద్దకు నల్గొండ జిల్ల ఉద్యమ కళాకారులు విభాగం కన్వీనర్ బొడ్డుపల్లి రామకృష్ణ ఉద్యమ గాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి గారి ఆదేశానుసారం మేరకు నల్గొండ జిల్లా ఉద్యమకారులకు సంఘీభావం ప్రకటించనైనదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళాకారులు,చెట్టుపల్లి వెంకన్న తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కళాకారుడు అరుణోదయ,పందిరి సైదులు తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కళాకారుడు,ఈర్ల యాదగిరి తెలంగాణ రాష్ట్ర కళాకారుడు,రామ్ కమలాసన్ తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు,ఆర్ నగేష్ బంజారా కోలాట బృందం నకిరేకంటి కిరణ్ కుమార్ తెలంగాణ ఉద్యమ కళాకారులు వెన్నమల్ల వెంకటేష్ ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ కళాకారుల విభాగం నిరుద్యోగ కళాకారుల హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఉద్యమకారుడు జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ జిల్లా ఉద్యమకారుల దీక్ష
తెలంగాణ ఉద్యమకారుల ఫోరం

దుబ్బ రాజన్న జాతర పోస్టర్ ఆవిష్కరణ

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ ఆలయ ఈవో రమాదేవి చేతులమీదుగా దుబ్బ రాజన్న జాతర పోస్టర్ ఆవిష్కరణజనవరి 1718 తేదీల్లో దుబ్బ రాజన్న జాతర పోస్టర్ ఆవిష్కరణతో ఏర్పాట్లకు శ్రీకారంరాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లి గ్రామంలో వెలసిన గ్రామ దేవత శ్రీ దుబ్బ రాజన్న స్వామి జాతర పోస్టర్‌ను వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈవో రమాదేవి చేతులమీదుగా ఘనంగా ఆవిష్కరించారు.ఈ నెల 17, 18 తేదీలలో భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్న జాతర సందర్భంగా గ్రామస్తులు మరియు జాతర కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఈవో రమాదేవి మాట్లాడుతూ, గ్రామ దేవత ఆశీస్సులతో జాతరను సంప్రదాయబద్ధంగా, శాంతియుతంగా నిర్వహించాలని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, జాతర కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ప్రముఖ వ్యాపారవేత్త బొందుగుల నగేష్ కు కీలక పదవి

నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి

ప్రముఖ వ్యాపారవేత్త సీనియర్ పాత్రికేయులు బొందుగుల నాగేష్ గుప్తా ఎల్లారెడ్డి మండల వైశ్య సంఘం పిఆర్ఓ గా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. వీరితోపాటుగా తృప్తి వార్ శివకుమార్ కూడా పిఆర్వో గా కొండ శైలేందర్ గుప్తా ప్రచార కమిటీ సారథిగా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.

ఎమ్మిగనూరు నుండి గూడూరు కు వెళ్లే రోడ్డు డబల్ రోడ్డు వేయాలివిద్యార్థి సంఘాల డిమాండ్

ఎమ్మిగనూరు నీలగిరి వార్త 10-01-2026

ఎమ్మిగనూరు నుండి గూడూరుకి వెళ్లే గుంతలు గుంతలు పడ్డ రహదారిని డబల్ రోడ్డు వేయాలని విద్యార్థి సంఘాల నాయకులు ఆఫ్రిద్ రఘునాథ్ కృష్ణ ఖాజా ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు నుండి గూడూరు వైపు కర్నూలుకు వెళ్లేటటువంటి రహదారి ప్రజలకు చాలా ఇబ్బందికరంగా మారిందని రోడ్డు వేసి దాదాపుగా నాలుగేళ్లు పైగానే గడవడం జరుగుతుంది అన్ని అప్పటినుండి ఇప్పటివరకు అడపాదడపా మరమ్మత్తులు వేస్తూ కాంట్రాక్టర్లు ప్రభుత్వం ఆ రోడ్డుకి కేటాయించినటువంటి నిధులను దుర్వినియోగం చేయడం జరిగిందని వారు వేసినటువంటి ప్యాచీలు కనీసం రెండు లేదా మూడు నెలల లోపే భారీగా గుంతలు పడడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిసర ప్రాంత గ్రామాలు ప్రజలు ప్రమాదాలతో అత్యవసర పరిస్థితుల్లో ఎమ్మిగనూరు పట్టణానికి చేరాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వచ్చేటటువంటి పరిస్థితి కనబడుతుంది ఇదే కాకుండా రోడ్లు గుంటలు గుంటలుగా పడడం వలన ఉదయం 7 8 గంటలకు రావాల్సినటువంటి బస్సులు కూడా 10 11 గంటలకు రావడం వలన విద్యార్థులకు పాఠశాలలకు వెళ్లలేకపోతున్నారని వారు అన్నారు కావున అధికారులు దీనిపైన స్పందించి టూ డబుల్ రోడ్డుగా వేసే విధంగా చూడాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో మరిన్ని ఉద్యమాలకు పూనుకుంటా మని వారు హెచ్చరించారు.

ఆపెస్సా డైరీ ఆవిష్కరణ

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి అపెస్సా 2026 డైరీ ని ఆ శాఖ రాష్ట్ర సంఘ జనరల్ సెక్రటరీ జోడాల విజ్ఞప్తి మేరకు కొవ్వూరు నియోజక వర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు 2026 డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలను అనుసరిస్తూ ఉద్యోగులు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంటమని రామకృష్ణలు, తాళ్లపూడి తహసీల్దార్ లక్ష్మీ లావణ్య, ఎంపిడిఓ వేణుగోపాలరెడ్డి, డిప్యూటీ ఎంపీడీఓ వీరన్న, డి.ఆర్.డీ.ఏ, ఐకెపి, ఎం.ఆర్.జి.ఎస్ ఉద్యోగులు, మీడియా సభ్యుల మధ్య ఆపెస్సా డైరీ ఆవిష్కరణ జరిగినది. రాష్ట్ర అపెస్సా జనరల్ సెక్రటరీ జోడాల వెంకట్ మాట్లాడుతూ డైరీ లో విలువైన సమాచారం ఉన్నందున విద్యార్థులకు, రీసెర్చ్ స్టూడెంట్స్ కి ఉపయోగ పడుతుంది అని అంటూ, ఏఎస్ఓ ల సమస్యల పై నిరంతర పోరాటమే తమ లక్ష్యం అని అన్నారు.

జాతీయ ఐక్యత దేశభక్తి ప్రతిబింబించేలా గణతంత్ర వేడుకలు నిర్వహించాలి

మార్కాపురం జిల్లా జనవరి 10నీలగిరి వార్త ప్రతినిధి

మార్కాపురం జిల్లా విశిష్టతతో పాటు దేశ భక్తి స్పష్టంగా ప్రతిబింబించేలా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ నెల 20వ తేదీ నుంచే ప్రజల్లో అవగాహన కల్పించేలా వివిధ వర్గాలను భాగస్వాములుగా చేసుకొని పలు కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గణతంత్ర వేడుకల నిర్వహణలో అన్ని శాఖల మధ్య సమన్వయం కీలకమని, ఇప్పటి నుంచే సమగ్రంగా దృష్టి సారిం చాలని అధికారులను ఆదేశించారు. ముఖ్య ంగా ప్రజా ప్రతినిధులకు ఆహ్వానాలు పంపే విషయంలో, ప్రోటోకాల్ పాటిం చడంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ ఏడాది గణతంత్ర దినోత్సవ ప్రధాన కార్యక్రమాలు స్థానిక ఎస్.వి.కె.పీ కళాశాల మైదానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమం ఘనంగా, క్రమ బద్ధంగా సాగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అలాగే, జనవరి 26వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు సబ్ కలెక్టర్ బంగ్లాలో సంప్రదాయబద్ధంగా 'ఎట్ హోం' కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రముఖులు పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గణతంత్ర దినోత్సవం ప్రతి పౌరునిలో రాజ్యాంగ విలువలు, జాతీయ ఐక్యతను మరింత బలపరిచేలా ఉండాలని, అందుకు తగిన విధంగా కార్యక్రమాల రూపకల్పన జరగాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు తెలిపారు.

"ఉజ్వల హై స్కూల్ లో ముందస్తు సంక్రాంతి వేడుకలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

కరస్పాండెంట్ వి. అరుణాద్రిడైరెక్టర్ పి వెంకటేశ్వర్లు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ఉజ్వల హై స్కూల్ లో సంక్రాంతి పండగను పురస్కరించుకొని ముందస్తు వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. తెలుగు సంస్కృతికి, సంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలిచే ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వి అరుణాద్రి మాట్లాడుతూ సంక్రాంతి అంటే కేవలం పండుగ మాత్రమే కాదని, అది మన రైతాంగ సంస్కృతికి, నిదర్శనమని పేర్కొన్నారు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే మకర సంక్రాంతి కాలం ప్రకృతిలో గొప్ప మార్పును తెస్తుందని, ఇది రైతుల ఇళ్లలోకి కొత్త పంటలు వచ్చే శుభ సమయమని విద్యార్థులకు వివరించారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు మన జీవన విధానంలో భాగమని, విద్యార్థులు భోగభాగ్యాలతో, సుఖసంతోషాలతో విధిగా ఎదగాలని ఆకాంక్షించారు. వేడుకల్లో భాగంగా పాఠశాల ప్రాంగణం పల్లెటూరిని తలపించింది. చిన్నారులు హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు, గొబ్బెమ్మలతో సంక్రాంతి పండుగ విశిష్టతను కళ్లకు కట్టినట్టుగా ప్రదర్శించారు. సాంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోతున్న విద్యార్థులు తెలుగుదనాన్ని చాటిచెప్పారు. పెద్ద తరగతి విద్యార్థినిలు రంగురంగుల ముగ్గులు, గొబ్బెమ్మలతో రంగోలి పోటీల్లో పాల్గొని తమ సృజనాత్మకతను చాటగా, బాలురు రంగురంగుల పతంగులను ఎగురవేస్తూ కైట్ ఫెస్ట్‌లో సందడి చేశారు. మన పూర్వీకులు అందించిన పండుగ సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పి.వెంకటేశ్వర్లు మరియు ఉపాధ్యాయుని. ఉపాధ్యాయులు రజియా సుల్తానా. ఆట్టేపల్లి సంధ్య. మౌలిక. రమ్య సారిక. మమత లావణ్య. శ్రావణి జయంతి. మాధవి. అలేఖ్య. స్వాతి. శ్రీధర్ చంద్ర. మరియు విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

వైశ్యులు ధర్మబద్ధమైన వ్యాపార వేత్తలు: ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధిఎల్లారెడ్డి

మండల వైశ్య సంఘం ప్రమాణ స్వీకార మహోత్సవంలో కోలాహలం ఎల్లారెడ్డి: సమాజ గమనంలో వైశ్యులు పోషించే పాత్ర అద్వితీయమని, ఎల్లప్పుడూ ధర్మబద్ధమైన వ్యాపారాన్ని నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు కొనియాడారు. ఎల్లారెడ్డి మండల వైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమ విశేషాలు ఇలా ఉన్నాయి:పూల వర్షం.. గజమాలతో ఘన స్వాగతం! ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు గారి రాకతో ఎల్లారెడ్డి పరిసర ప్రాంతాలు సందడిగా మారాయి. వైశ్య సంఘం ప్రతినిధులు ఆయనకు గజమాలతో ఘన స్వాగతం పలికారు. దారిపొడవునా కార్యకర్తలు, సంఘం సభ్యులు పూల వర్షం కురిపిస్తూ ఆయనను వేదిక వద్దకు ఆహ్వానించారు. బాణసంచా వెలుగుల్లో వేదికప్రమాణ స్వీకార కార్యక్రమం అత్యంత వైభవంగా సాగింది. ఎమ్మెల్యే వేదికపైకి చేరుకున్న సమయంలో పేల్చిన టపాసులు, బాణసంచా హంగామా సభికులను విశేషంగా ఆకట్టుకుంది. పండుగ వాతావరణాన్ని తలపించేలా వేదికను ముస్తాబు చేశారు.ప్రముఖుల సత్కారంఈ వేడుకలో భాగంగా ప్రముఖ వైశ్య నేతలు తమ గౌరవాన్ని చాటుకున్నారు: లి సిద్ది శ్రీధర్ మరియు వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే గారిని కలిసి ప్రత్యేక జ్ఞాపికను అందజేశారు. లి ముస్తాల పార్థసారథి మరియు వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే గారికి ప్రత్యేక బహుమతులు అందజేసి ఘనంగా సత్కరించారు.ఎమ్మెల్యే సందేశం:"వ్యాపారమే ధర్మంగా.. ధర్మమే వ్యాపారంగా భావించే గుణం వైశ్యులది. ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంలో వీరి కృషి మరువలేనిది. నూతన కార్యవర్గం వైశ్యుల సంక్షేమం కోసం, సామాజిక సేవా కార్యక్రమాల కోసం శక్తివంచన లేకుండా కృషి చేయాలి." అని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

అంగరంగ వైభవంగా శ్రీ కాలబైరవ స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి; నీలగిరి వార్త:

రామారెడ్డి మండలం ఇసన్నపల్లి గ్రామం లోని ప్రసిద్ధ శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో నూతనంగా నియమితులైన చైర్మన్ మరియు కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం నేడు అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ హాజరై, ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ మరియు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ,"నేను పుట్టింది, పెరిగింది ఈ శ్రీ కాలభైరవ స్వామి చెంతనే. పుట్టిన నేలకు సేవ చేసే అదృష్టం అందరికీ రాదు. ఆ అదృష్టం నాకు లభించింది. నా చేతుల మీదుగా ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం జరగడం ఎంతో సంతోషంగా ఉంది" అని తెలిపారు. దక్షిణ కాశిగా పేరొందిన ఈ ఆలయ అభివృద్ధి కోసం తొలిసారిగా అసెంబ్లీలో గళం విప్పి మాట్లాడానని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి మన అందరి బాధ్యత అని, కమిటీ సభ్యులు నిత్యం ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని, ఆలయ సంప్రదాయాలు, కట్టుబాట్లను కాపాడాలని సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన చైర్మన్‌కు మరియు కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే మదన్ మోహన్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

రిలే నిరాహార దీక్ష 7వ రోజు ఎమ్మిగనూరు జిల్లా సాధన కమిటీకి సంపూర్ణ మద్దతు తెలియజేసిన ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు

ఎమ్మిగనూరు జనవరి10-01-2026

ఎమ్మిగనూరును జిల్లాగా ప్రకటించకపోతే ప్రజా ప్రతినిధుల ఇండ్లు ఆఫీసులు ముట్టడిస్తాంఎమ్మిగనూరు ఏపీ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు నాగేష్ మాదిగ, ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ప్రధాన కూడలిలో ఎమ్మిగనూరు జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో 7వ రోజు నిరాహార దీక్షలు కొనసాగాయి. ఈ దీక్షలకు మద్దతుగా ఏపీ ఎమ్మార్పీఎస్ ఈరోజు సంపూర్ణ మద్దతును తెలియజేయడం జరిగింది దీక్షలో భాగంగా ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మిగనూరును జిల్లా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆలోచన చేసి ఎమ్మిగనూరును జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు ఎమ్మిగనూరు లో దాదాపు 2000 నుండి 3000 ఎకరాల దాకా ప్రభుత్వ భూములే ఉన్నాయి. కాబట్టి అభివృద్ధికి చాలా తొందరగా వేగంగా పూనుకుంటుందని తెలియజేశారు. అలాగే ఐదు నియోజకవర్గాలను కూడా అభివృద్ధి చేయాలని నెపంతో ఏ ఒక్క ప్రాంతం కూడా వెనకబడకూడదని ఉద్దేశంతోనే ఈ రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది కాబట్టి ఈ ఐదు నియోజకవర్గ ప్రజలందరూ ఆలోచన చేసి ఎమ్మిగనూరు జిల్లా కోసం ప్రజలు అందరూ, రాజకీయ పార్టీలు సంపూర్ణ మద్దతు తెలపాలని డిమాండ్ చేశారు అదేవిధంగా ఎమ్మిగనూరును జిల్లాగా ప్రకటించకపోతే ప్రజాప్రతినిధుల ఇండ్లు ఆఫీసులు ముట్టడిస్తామని మాట్లాడారు ఎమ్మిగనూరు జిల్లా సాధన కమిటీ మరియు అన్ని ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సీఎం గారి దృష్టికి తీసుకుపోతామని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారుఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి పరిగల ప్రకాష్ రాజ్ మాదిగ,ఎమ్మిగనూరు తాలూకా ప్రధాన కార్యదర్శి విజయ్ మాదిగ,ఎమ్మిగనూరు తాలూకా ఉప అధ్యక్షులు సురేష్ మాదిగ పెద్దకడబూరు మండలం అధ్యక్షులు హెచ్ ఆశీర్వాదంపెద్దకడబూరు మండలం ప్రధాన కార్యదర్శి రాజేష్చిన్నతుంబలం గ్రామ కార్యదర్శి బసవరాజుకందనాతి ఈరన్న గ్రామ అధ్యక్షులు నరసన్న ఉపాధ్యక్షులు, దేవదాసు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

సాంప్రదాయ విలువల బోధనకు వేదికగా వాసవి విద్యానికేతన్ సంక్రాంతి సంబరాలు

మార్కాపురం జిల్లాజనవరి 10

నీలగిరి వార్తప్రతినిధి

వాసవి విద్యానికేతన్‌లో అంబరాన్ని అంటిన ముందస్తు సంక్రాంతి సంబరాలు. మార్కాపురం పట్టణంలోని వాసవి విద్యానికేతన్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. రంగయ్య , ఏ.వి రంజిత్ నిర్వహణ అధికారులు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, డీఎస్పీ నాగరాజు, మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకటరెడ్డి గుంటక సుబ్బారెడ్డి, జీ.వనజాక్షి మున్సిపాలిటీ, గవర్నమెంట్ పర్సనాలిటీ డెవలప్మెంట్ ఆఫ్ స్కూల్ ఎన్.లావణ్య,ఐడియల్ కాలేజ్ ప్రిన్సిపాల్ వై.రమేష్ తదితర ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కే.రంగయ్య మాట్లాడుతూ, సూర్యుడు మకర రాశిలో ప్రవేశించే సందర్భాన్ని సంక్రాంతిగా పిలుస్తారని, ఇది తెలుగువారి ముఖ్యమైన పండుగగా రైతుల కష్టఫలితానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ధాన్యం ఇంటికి చేరి ప్రతి కుటుంబం ఆనందంగా ఉండే శుభ సందర్భమే సంక్రాంతి అని వివరించారు. అనంతరం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి చిన్నారులకు బోగి పండ్లు వేసి ఆశీర్వదించి, అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. డీఎస్పీ నాగరాజు కూడా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల యాజమాన్యం వచ్చిన విశిష్ట అతిథులకు సన్మానం చేయగా, చిన్నారులు ఆటపాటలు, సాంప్రదాయ నృత్యాలు, హరిదాసుల వేషధారణతో కార్యక్రమాన్ని మరింత ఆకట్టుకునేలా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన అందరికీ కే.రంగయ్య కృతజ్ఞతలు తెలుపుతూ, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

జనసేన ఇన్చార్జి గా టీవీ రామారావు పునర్నియమకం నియామకం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు జనసేన కొవ్వూరు నియోజక వర్గ ఇన్చార్జి గా మాజీ ఎమ్మెల్యే టివీ రామారావు ను నియమిస్తూ శనివారం ఆ పార్టీ ఉత్తర్వులు జారీచేసింది. గత నాలుగు నెలల క్రితం పలు ఆరోపణల నేపథ్యంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జి గా కొనసాగుతున్న టీవీ రామారావు ను ఆ బాధ్యతల నుంచి తొలగించారు. అనంతరం జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ ఆధ్వర్యంలో నిజ నిర్ధారణ కమిటీ కొవ్వూరు నియోజకవర్గం లో పర్యటించి అధిష్టానానికి నివేదిక అందజేశారు. నివేదిక పరిశీలన అనంతరం తిరిగి టీవీ రామారావు ను కొవ్వూరు నియోజకవర్గం ఇంచార్జి గా నియమిస్తూ ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్ ఆదేశాలను జారీ చేశారు. టీవీ రామారావు నియామకం పట్ల కొవ్వూరు టౌన్ జనసేన పార్టీ అధ్యక్షులు దేగల రాము,కాపవరం ఎంపిటిసి ఎరుబండి సురేశ్, కన్నాజి రామాంజనేయులు, సిద్దా శివరామకృష్ణ, అయితం మణికంఠ, సిద్దా మురళి, పూటి రమేష్, పుప్పాల సత్యనారాయణ, నామన చిన్న బూరయ్య బోడెం సుబ్రమణ్యం, కల్లూరి సుబ్రమణ్యం, ఏపుగంటి రాజు, తొర్లపాటి చంద్రశేఖర్, యడ్లపల్లి అవినాష్, సాయన సుబ్బారావు, నామన బుల్లిరాజు, వీర మహిళలు పసలపూడి వెంకటలక్ష్మి, దేగల నికిత నియోజవర్గం నుంచి జనసేన కార్యకర్తలు భారీగా తరలివచ్చి అభినందనలు తెలిపారుతదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజల భద్రత నిర్లక్ష్యమా, కంభం రోడ్డులో వేగ నియంత్రణ గట్టు అభ్యర్థన

మార్కాపురం జిల్లా జనవరి 10

నీలగిరి వార్తా ప్రతినిధి

పట్టణంలోని కంభం రోడ్డులో గల బ్రహ్మంగారి మఠంరజియా సుల్తానా మసీద్ ప్రాంతంలో తక్షణమే వేగ నియంత్రణ గట్టు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు డాక్టర్ షేక్ మహబూబ్ వలీ అధికారులను కోరారు. ఈ ప్రాంతంలో ఉన్న మలుపులు ప్రమాదకరంగా మారాయని, వేగంగా దూసుకెళ్తున్న వాహనాల కారణంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో పట్టణంలోని అనేక ప్రాంతాల్లో అధికారులు వేగ నియంత్రణ గట్టు ఏర్పాటు చేసినప్పటికీ, నిజంగా అవసరమైన మలుపుల వద్ద వాటిని వేయకపోవడం వల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతోందని తెలిపారు. ముఖ్యంగా శ్రీనివాస థియేటర్ సమీపంలోని బ్రహ్మంగారి మఠం ప్రధాన మలుపు ముస్లిం స్మశాన వాటిక వద్ద మలుపు ప్రాంతం ప్రమాదకరంగా మారిందని పేర్కొన్నారు. అలాంటి కీలక ప్రాంతాల్లో వేగ నియంత్రణ గట్టు లేకపోవడం ఏమిటని ఆయన అన్నారు. అదేవిధంగా పట్టణ ప్రధాన వీధుల్లో వేసిన సీసీ రోడ్లకు మధ్య ఉన్న కలయిక భాగాలలో తారు నింపకపోవడం వల్ల కొత్తగా వేసిన రోడ్లు వేగంగా చిద్రమవుతున్నాయని తెలిపారు. కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లు ఈ విధంగా దెబ్బతింటే భవిష్యత్తులో మరింత నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని, ఈ విషయాన్ని ఆర్ అండ్ బి అధికారులు తీవ్రంగా పరిగణించాలని. షేక్ మహబూబ్ వలీ సూచించారు. ప్రజల భద్రత దృష్ట్యా పట్టణంలోని కంభం రోడ్డులో మసీదు వద్ద యుద్ధ ప్రాతిపదికన నియంత్రణ గట్టు ఏర్పాటు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అధికారులు వెంటనే స్పందించాలని ఆయన కోరారు.

టిడిపి యువగళం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి క్రీడల పోటీలు ఉత్సాహాన్ని కల్గించి, పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయని, సంక్రాంతి సందర్భంగా స్వగ్రామలకు వచ్చిన సందర్భం లో సంక్రాంతి సంబరాలు గుర్తు చేసి విధంగా కార్యక్రమాలు ఏర్పాటు చేయటం విశేషమని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. అన్నదేవరపేట గ్రామం లో టీడీపీ యువగళం నాయకులు కాకర్ల సత్యేంద్ర ఆధ్వర్యంలో లో ఏర్పాటు చేసిన కబడి, వాలి బాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుఎమాట్లాడుతూ ఈ వేడుక ఏర్పాటు చేసిన యువగళం ను అభినందించారు. కాగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మాత్రమే ఆటల పోటీల లో పాల్గొనే అవకాశం ఉందని, ప్రవేట్ స్కూల్స్ ఆటలాడే అవకాశం లేదని అన్నారు. ప్రభుత్వం కూడా ఆటల పట్ల శ్రద్ధ కనబరుస్తోందని అన్నారు. ఈ కార్యక్రమం లో క ఏ.ఎం.సి చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ హరిబాబు, స్థానిక నాయకులు జి.వి, కుచిపూడి గణపతి, పైడిమెట్ట స్కీమ్ అధ్యక్షులు ముళ్ళపూడి రామచంద్రం, చెన్న సత్యనారాయణ దత్తుడు, కనక రత్నం, బల్లిపాడు శంకర్, కాకర్లశ్రీను కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఇందిరా ఇంజనీరింగ్ కళాశాలలో అంగరంగ వైభవంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

మార్కాపురం జిల్లా జనవరి 10

నీలగిరి వార్త ప్రతినిధి

ఇందిరా ఇంజనీరింగ్ కళాశాలలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది వారి కుటుంబ సభ్యులతో కలిసి ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వి.హెచ్.ఆర్.విద్యాసంస్థల చైర్మన్ శ్రీ వెన్నా హనుమారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా సాగి పండుగ వాతావరణాన్ని ప్రతిబింబించాయి. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన కార్యక్రమాలతో కళాశాల ఆవరణ అంతా సందడి వాతావరణంతో నిండి పోయింది. తెలుగు వారి సంప్రదాయం, సంస్కృతి, మహిళా మూర్తుల గొప్పతనాన్ని ప్రతిబింబించేలా విద్యార్థులు ఆకట్టుకునే విధంగా రంగవల్లులను తీర్చిదిద్దారు. సుందరంగా, కళాత్మకంగా రూపొందించిన ఈ రంగవల్లులను తిలకించిన చైర్మన్ వెన్నా హనుమారెడ్డి , అధ్యాపకులు, సిబ్బంది తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ముగ్గులు వేసిన ప్రతి ఒక్కరిని చైర్మన్ ప్రత్యేకంగా అభినందిస్తూ, సంక్రాంతి పండుగ విశిష్టతను ప్రతిబింబించేలా రూపొందించిన రంగవల్లులు విద్యార్థుల కళాత్మకత, సృజనాత్మకతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సంస్కృతీ అవగాహనను పెంపొందిస్తాయని ఆయన అన్నారు. సంక్రాంతి పండుగ అనగానే గొబ్బెమ్మలు, పిండివంటలు, తెలుగు సంప్రదాయాలు గుర్తుకువస్తాయని, ఈ సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని చైర్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం అందరిలో పండుగ ఉత్సాహాన్ని మరింత పెంచిందని తెలిపారు.

రైతులకు అందుబాటులో యూరియా

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు మండలం కాపవరం సొసైటీ పరిధిలో యూరియా అందుబాటులో ఉందని సొసైటీ చైర్మన్ సుంకర సత్తిబాబు తెలియజేశారు. సత్తిబాబు మాట్లాడుతూ సొసైటీ పరిధిలో రైతులకు ఎటువంటి అంతరాయం లేకుండా యూరియా సరఫరా చేస్తామని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు ఉచితంగా పంపిణీ

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉభయగోదావరి జిల్లాలకు చెందిన పదిమంది కాళ్ళు లేని దివ్యాంగులకు ప్రోస్తటిక్ లెగ్స్ గన్నవరం లోనీ హిల్స్ సంస్థ సహకారంతో ఉచితముగా ఇప్పించడం జరిగింది. ప్రయాణ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించిన దాతలు సుహానా న్యాచురల్ పవర్ సిస్టమ్స్ యాజమాన్యం షబీర్ బాషా 2 వేలు,ఫ్రెండ్ 1500 రూపాయలు, రైస్ మిలర్ల సంఘ అధ్యక్షులు సింహాద్రి జనార్దన్ 1,000,యాళ్ల బాబురావు 1000 రూపాయలు,మారుతీ సూపర్ మార్కెట్ యాజమాన్యం 500, తాజ్ డయాగ్నస్టిక్ ల్యాబ్ రజాక్ 500,ా. ా. ా జోడాల వెంకట్ 500, టీచర్ రాజశేఖర్ 500,ఈ కార్యక్రమం లో దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ ప్రతి నిధులు ప్రత్తిపాటి నాగరాజు, వేములూరి రాజ్ కుమార్,ముఖ్య అతిదిగ వై.కె శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రత్తిపాటి నాగరాజు మాట్లాడుతూ ఆర్థిక సహాయం అందించిన దాతలకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు. రాష్ట్రవ్యాప్తముగ ఉన్న దివ్యాంగులు కుత్రిమ అవయవాలు కావాల్సినవారు తమ సంస్థ ను 939 108 9381 సంప్రదించినట్లయితే ఉచితంగా వారికి అందిస్తామని తెలియజేశారు.

ఎమ్మెల్యే సహకారంతో స్వదేశానికి చేరుకున్న మహిళ

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు మహిళ ఏజెంట్ చేతితో మోసపోయి మలేషియలో ఇబ్బంది పడుతున్న కొవ్వూరు మూడో వార్డుకు చెందిన నంబూరి దీపిక ను కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు సహకారంతో స్వదేశానికి చేరుకున్నారు. స్వదేశానికి రాలేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని వారి తల్లి తండ్రులు కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగే గ్రీవెన్స్ కార్యక్రమంలో తమ కుమార్తెను స్వదేశానికి తీసుకురావాలని, అక్కడ ఆమె పడుతున్న ఇబ్బందులను అర్జీ రూపంలో ఎమ్మెల్యే కు అందజేశారు. దీంతో ఎమ్మెల్యే వేంకటేశ్వరరావు పోలీసుల సహకారంతో సంబంధిత అధికారులతో మాట్లాడి కొవ్వూరు లోని మూడో వార్డు క్రిస్టియన్ పేటకి చెందిన నంబూరి దీపికను స్వదేశానికి రంపించారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యేను, నాయకులను, పోలీసులను కలిసి కృతజ్ఞతలు తెలియజేసారు. ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంఠమణి రామకృష్ణ, నాయకులు సూరపనిచిన్ని,సూర్యదేవరరంజిత్, గోరి జాల వెంకటప్రసాద్ దయన రామకృష్ణ కొక్కిరిపాటి రాజు తదితరులు ఉన్నారు.